

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
12 పేజీలు సోమవారం | నవంబర్ 06, 2023 | www.navatelangana.com

డబ్బు, మద్యం ప్రలోభాలపై కఠిన చర్యలు తీసుకోవాలి
3 లో...

- సీఈఓకు "ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక" విజ్ఞప్తి.



అమీర్‌పేట డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం
4 లో...



కాంగ్రెస్ అభ్యర్థులకు బీఫామ్‌లు అందజేత





నవతెలంగాణ-సిటీబ్యూరో

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగే అభ్యర్థులకు బీఫామ్‌లను అందజేసింది. ఆదివారం గాంధీ భవన్‌లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరీ, విశ్వనాథ్, ఉపాధ్యక్షులు నిరంజన్, పార్టీ అభ్యర్థులకు బీఫామ్‌లు అందజేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభ్యర్థి గద్దర్ కూతురు వెన్నెల, జూబ్లీహిల్స్ అభ్యర్థి అజహారుద్దీన్, గోషామహల్ అభ్యర్థి మొగిలి సునితరావు, చాంద్రా యణగుట్ట అభ్యర్థి బోయ నగేష్, ఆదం సంతోష్‌కుమార్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ కోటా నీలిమల తదితరులు పార్టీ బీఫామ్‌లను అందుకున్నారు.



మౌనమేలనోయి 'మల్లన్న'



- ఎన్నికల ప్రచారంలో కనబడని జోష్
- సంక్షేమ పథకాలే తప్ప అభివృద్ధి ఏం చేశారో చెప్పాలేని వైనం
- అడుగడుగునా అడ్డుకుంటున్న ప్రజలు
- ఓటెయ్యకండి అంటూ విసుకుంటున్న మంత్రి

8 లో...

దళితులను మోసం చేసిన సీఎం కేసీఆర్
డాక్టర్ కోట నీలిమ
3 లో...

మంత్రి సబిత గన్‌మన్ ఆత్మహత్య
వివరాలు మెయిన్‌లో

ప్రజలకు సేవ చేయడమే
తెలంగాణ సర్కార్ లక్ష్యం



- దేశంలోనే అత్యంత సురక్షితమైన శాంతి భద్రతలకు నిలయం హైదరాబాద్ నగరం
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

దేశంలోనే అత్యంత సురక్షితమైన, శాంతి భద్రతలకు నిలయం హైదరాబాద్ నగరమని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం రాత్రి సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని రాంగోపాల్‌పేట డివిజన్‌లో గల పీజీ రోడ్డులో ఉన్న ఆర్యవైశ్య భవన్‌లో ఫెడరేషన్ ఆఫ్ పీజీరోడ్ కాలనీ, అపార్టుమెంట్ సొసైటీస్ ఆధ్వ ర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లా డుతూ గుజరాతి, జైన్, అగర్వాల్, మహేశ్వరి సమాజ్, రాజస్థాని తదితర సమాజ్‌లకు చెందిన ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ భాష, ప్రాంతం ఏదైనా ఇక్కడ నివసించే వారంతా తమ వారేనని, తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఇక్కడ స్థిర పడిన వారిలో కొందరిలో కొంత ఆందోళన ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో తొమ్మిది న్నర సంవత్సరాలలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుతో తెలంగాణ రాష్ట్రం గొప్ప రాష్ట్రంగా అవతరించిందన్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని రకాల వ్యాపారాలు సాఫీగా సాగు తున్నాయన్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా తెలంగాణ సర్కార్ ముందుకు సాగుతుందన్నారు. 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధిని తాము అధికారంలోకి వచ్చిన మిగతా 3 లో



రాజకీయాల్లోకి నిజాయితీపరులు రావాలి

- సేవ వ్యాపారంగా మారుతోంది
- రాజకీయాల్లో యువతకు అవకాశాలు ఇవ్వాలి
- నిజాయితీగా పని చేసిన నాయకులే స్ఫూర్తి
- మాజీ సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ, ఆర్పీ పట్నాయక్

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాజకీయాల్లోకి నిజాయితీపరులు రావాలని మాజీ సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ, ఆర్పీ పట్నాయక్ ఆకాంక్షించారు. సమాజంలో మంచి మార్పు కోసం నీతిగా, నిజాయితీగా పని చేసిన ఎమ్మెల్యేలను యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయం అంటే నేడు వ్యాపారం అయిపోయిందన్నారు. డబ్బు ఉన్నవారే రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన అందరిలో ఉందనీ, పది, ఇరవై ఏండ్ల క్రితం మిగతా 3 లో

2

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

సోమవారం | నవంబర్ 06, 2023 | www.navatelangana.com

అక్రమంగా మద్యం తరలిస్తే కఠిన చర్యలు

● నాంపల్లి ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ సుధాకర్ వర్మ



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అక్రమ మద్యాన్ని అరికట్టడానికి రూపొందించిన వెరిట్ యాప్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నాంపల్లి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ వర్మ తెలిపారు. ఆదివారం నాంపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బ్రాందీ షాపుల నుంచి అక్రమంగా మద్యం తరలించకుండా ఆయా వైన్స్ షాపుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు వెరిట్ యాప్ ద్వారా మద్యం ఒరిజినలా? కల్తీయా? అన్నది తెలుసుకోవచ్చన్నారు. ఎవరైన మద్యాన్ని అక్రమంగా తరలిస్తుంటే టోల్ ఫ్రీ నెంబర్ 18004252523కు సమాచారం అందిస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎవరైనా అక్రమంగా మద్యాన్ని నిల్వ ఉంచినట్లయితే తమకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. అక్రమంగా మద్యం తరలించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట:

ప్రజల సంక్షేమ లక్ష్యంగా వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఆదివారం అంబర్‌పేట నియోజకవర్గం పరిధిలోని గోల్నాక నల్లకుంట కాచిగూడ డివిజన్ పరిధిలోని ఇంటింటి పాదయాత్ర నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పేదలకు అవసరమైన అనేక సంక్షేమ పథకాలను తెచ్చింది తామేనని, రానున్న ఎన్నికల్లో మరోసారి వచ్చేది కూడా తామేనన్నారు. పదేండ్లలో పేదల కోసం అనేక సంక్షేమ పథ కాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సుమారు 60 పథకాలు తెచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ముందు, ఆరు గ్యారెంటీలంటూ కాంగ్రెస్ చేస్తున్న హడావిడిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు.



బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన విజయాలను ఓటర్లకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపైనే ఉన్నదని తెలిపారు. అను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను అందించాని నియోజకవర్గ ప్రజలు మరోసారి తనకు అవకాశం కల్పించి విజయాన్ని అందించాలని, సేవకుడిలా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేడి ప్రసాద్, భాస్కర్ గౌడ్, రమణ నాయుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగల అభ్యున్నతికి కేసీఆర్ నిరంతరం కృషి



నవతెలంగాణ - ముషీరాబాద్

దళితుల అభ్యున్నతికి కృషిచేసిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ, తెలంగాణ ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు అన్నారు. బీఆర్ఎస్ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షులు రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జన్ను కనకరాజు మాదిగ, ఇటుక రాజు మాదిగ హాజరై ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు ఎన్నికల్లో పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మాదిగల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారన్నారు. మాదిగ బతుకుల్లో వెలుగు నింపడానికి దళిత బంధు అనే బృహత్కరమైన పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. దళితులను ఆర్థికంగా ఎదిగేందుకు కృషిచేసి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతిగా నిలిచారని తెలిపారు. ముఠాగోపాల్ గెలుపునకు కృషి చేస్తామన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్‌కు మాదిగలు పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ముషీరాబాద్ ఇంఛార్జి శ్రీనివాస్, బల మల్లేష్, కొమ్ము కృష్ణ, ఇటుక గోపి, నాగరాజు, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు బీసీల పూర్తి మద్దతు

● బిసి సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మాదేశి రాజేందర్

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ విజయానికి బీసీల పూర్తి మద్దతు ఉంటుందని బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మాదేశి రాజేందర్ అన్నారు. ఆదివారం ముషీరాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాదేశి రాజేందర్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి చేయడంలో ముఠాగోపాల్ శ్రమ వెలకట్టలేనిదన్నారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. బీసీల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారని బీసీ బందు పథకం ద్వారా బీసీలను ఆర్థికంగా ఆదుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి



బీసీల పూర్తి మద్దతు ఉంటుందని ముషీరాబాద్‌లో అత్యధిక మెజారిటీతో ముఠా గోపాల్‌ను గెలిపించుకుంటామన్నారు. ఈ సమావేశంలో, బీసీ సంక్షేమ సంఘం ముషీరాబాద్ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు మాదేశి కళావతి తదితరులు పాల్గొన్నారు.

'ప్లేన్ కెనాల్ సిస్టమ్' ద్వారా రైతులకు సాగునీరు అందిస్తాం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే 'ప్లేన్ కెనాల్ సిస్టమ్' ద్వారా రైతులకు సాగునీరు, ప్రజలకు త్రాగునీటిని అందిస్తామని జై మహా భారత్ పార్టీ జాతీయ అధ్యక్షులు భగవాన్ అనంత విష్ణు (ప్రభు) హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థి ప్రముఖ సినీనటి నాగమణికి బీ-ఫామ్‌ను అందజేశారు. తెలంగాణలోని 119 నియోజకవర్గ స్థానాల్లో కేవలం మహిళా అభ్యర్థులతో జై మహా భారత్ పార్టీ బరిలోకి దిగనున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయంలో ఆసక్తి ఉన్న మహిళామణులు తమ పార్టీలో చేరి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తమ పార్టీ



ఎంతో కృషి చేస్తుందన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా అన్ని రాష్ట్రాల్లో తమ పార్టీ పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే సంపూర్ణ మద్య పాన నిషేధం, భూలక్ష్మి పథకం కింద మహిళలకు 200 గజాల ఓపెన్ ఫ్లాట్, పావుల వడ్డీకే మహిళలకు రుణాలు, ఉచిత సోలార్ స్టవ్, ఉచిత విద్య, వైద్యం, మందుల పంపిణీ, రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర కల్పిస్తామని, గ్రామ గ్రామాన మార్కెట్ యార్డులను ఏర్పాటు చేస్తామని, జర్నలిస్టులకు రూ.20 వేల జీవన భృతి, ఇంటి స్థలం, టోల్ గేట్ల వద్ద ఉచిత ప్రవేశం కల్పిస్తామని ఆయన హామీలు ఇచ్చారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సుల్తానా ఖాన్, అబ్దుల్ ఖాదర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'60 జనరల్ స్థానాల్లో పోటీ'

● సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంబోత్ రాంబాబు నాయక్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో 60 జనరల్ స్థానాల్లో తమ అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంబోత్ రాంబాబు నాయక్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మొదటి విడత అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ఓటు పట్ల అవగాహన కల్పించి ప్రధాన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పేందుకు తమకున్న రిజర్వేషన్ స్థానాల్లో కాకుండా జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో తమ జీవన స్థితిగతుల్లో మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 స్థానాల్లో తమ అభ్యర్థులు బరిలో ఉంటారని పేర్కొన్నారు. అభ్యర్థులుగా నిర్మల్-రాజేష్ పవార్, కరీంనగర్-సంతోష్ రాథోడ్, మెదక్-డా.తారాచంద్ నాయక్, హుస్నాబాద్-కె.మురళి, కల్వకుర్తి-వి.రేఖ్యా నాయక్, షాద్‌నగర్-శివనాయక్,



ఇబ్రహీంపట్నం-దేవరం నాయక్, మహేశ్వరం-రఘురామ్ రాథోడ్, కొడంగల్-బాలకృష్ణ, కుత్బుల్లాపూర్-ఎస్పీ నాయక్, యాకత్ పూరా-సురేష్ నాయక్, జడ్చర్ల-ఎల్.మోహన్ నాయక్, వనపర్తి-కె.మూర్తి నాయక్, గద్వాల్-ఎం.వెంకటేష్ నాయక్, మునుగోడు-డి.పిఆర్ నాయక్, మిర్యాలగూడ-సుమన్ నాయక్, కోదాడ-బాలసుబ్రహ్మణ్యం, ఆలేరు-ఎం.సునీత సంజీవ్, జనగాం-డి.శంకర్, ఖమ్మం-హలావత్ శోభన్ నాయక్, పాలేరు-నెహ్రూ నాయక్ లను ప్రకటించారు.ఈ సమావేశంలో సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురామ్ రాథోడ్, వైస్-ప్రెసిడెంట్ వి.రేఖ్య నాయక్, పరశురాం, నాయకులు మోహన్ నాయక్, వి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయి. నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్ మామ్స్ హెూటల్ యజమాని వెంకటేష్ తన అనుచరులతో కలిసి గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికయ్యారు. ఎమ్మెల్యే వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ అస్లాం, ముచ్చకుర్తి ప్రభాకర్, వెంకట రామిరెడ్డి, పున్నం ప్రవీణ్, గొల్ల నాగులు గురుదీప్ సింగ్ చందు రమేష్ చారి తదితర నాయకుల హాజరయ్యారు.



సికింద్రాబాద్‌ను అభివృద్ధి చేయడంలో పద్మారావు విఫలం

సికింద్రాబాద్ బీజేపీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి మేకల సారంగా పాణి



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్ మండి డివిజన్ శ్రీనివాస నగర్, ఉప్పర్ బస్తీ, మహ్మద్‌గూడలో బీజేపీ అభ్యర్థి మేకల సారంగా పాణి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయటంలో పద్మారావు గౌడ్ విఫలమయ్యారన్నారు. నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేసి స్వలాభం కోసం పని చేస్తున్న పద్మారావు గౌడ్ ఓటమి ఖాయమన్నారు. సికింద్రాబాద్‌ను సమస్యల నిలయంగా మార్చిన ఘనత పద్మారావుగౌడ్‌దే అన్నారు. ప్రచారం కార్యక్రమంలో బీజేపీ నాయకులు మేకల కీర్తి హర్ష కిరణ్, బీజేపి సీతా ఫల్మండి డివిజన్ అధ్యక్షులు అంబాల రాజేశ్వరరావు, బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షులు హన్మంతు ముదిరాజ్, సికింద్రాబాద్ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయం కోసం తండాల్లో ప్రచారం

బీఆర్ఎస్ గిరిజనులకు ఎంతో చేసింది : బి.లక్ష్మణ్‌నాయక్

నవతెలంగాణ-ఓయూ

సీఎం కేసీఆర్ గిరిజనులను చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే గొప్పవి గిరిజనులకు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి ఈ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతిస్తున్నాము అని ఆల్ ఇండియా బంజారా స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాదావత్.లక్ష్మన్ నాయక్ అన్నారు. ఆల్ ఇండియా బంజారా స్టూడెంట్ ఆర్గనైజేషన్ జాతీయ కమిటీ, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'మా తండాలో మా రాజ్యం' అనే నినాదంతో 2456 తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడం, గిరిజన రిజర్వేషన్ 6 శాతం నుంచి 10 శాతం పెంచి లంబాడి గిరిజనుల్లో వెలుగును నింపిన మహోన్నతమైన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. వందల సంవత్సరాలుగా సాగు చేసుకుని బ్రతుకుతున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చి ఆదుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కి మద్దతు ఇవ్వాలని 22జిల్లాల జిల్లా నాయకత్వం రాష్ట్రం నాయకత్వం హరీష్‌రావు,కేటీఆర్, మాజీ ఎంపీ సీతారాం నాయక్ , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కరాటే రాజు నాయక్ అధ్వర్యంలో 33 జిల్లాలో 100 నియోజికవర్గలో ప్రచారం చేసి బీఆర్ఎస్‌ని గెలిపిస్తామని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా బంజారా స్టూడెంట్ ఆర్గనైజేషన్ తెలంగాణ శాఖ రాష్ట్ర అధ్యక్షుడు, బాదావత్ లక్ష్మణ్ నాయక్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్,రాష్ట్ర కార్యదర్శి, సివా నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్‌తో పాటుగా 22 జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

రాజకీయాల్లోకి నిజాయితీపరులు రావాలి

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయం అంటే సేవగా, నిరంతరం ప్రజల కోసం పని చేసే మహోత్కర కార్యంగా ఉండేదన్నారు. అలాంటి నిజాయితీగా ప్రజలకు సేవ చేసిన ఎమ్మెల్యేలను రేపటి యువతరానికి పరిచయం చేయాల్సిన బాధ్యతను యూత్ ఫర్ యాంటీ కరప్షన్ తీసుకుందన్నారు. ఐదుగురు ఎమ్మెల్యేలను అదివారం బేగంపేట హరితా ప్లాజాలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి అధ్యక్షతన నిజాయితీ ఎమ్మెల్యేల ఆత్మీయ సత్కారం సమావేశంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెలక్షన్ కమిటీ చైర్మెన్ దన్నపునేని అశోక్ కుమార్, మాధవ రెడ్డి, యూత్ ఫర్ యాంటీ కరప్షన్ మీడియా ఇన్‌చార్జి జయరాం, సభ్యులు డాక్టర్ స్రవంతి, కొమటి రమేశ్ బాబు, కొన్నె దేవేందర్, జి.హరి ప్రకాశ్, కానుగంటి రాజు, బత్తిని రాజేష్, ప్రవీణ్, రాజ్ కుమార్, గంగాధర్, చింతల్ రమేష్, జి.హరిప్రకాశ్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు. రాజేంద్ర పల్నాటి మాట్లాడుతూ సమాజంలో మంచిని పెంచాలన్నారు. మంచి నాయకులు, మంచి అధికారులు పెరగాలనే ఆలోచనతోనే ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు. సమాజం చెడిపోతుందని అందరూ అనేవారే కానీ, మంచి కోసం ప్రయత్నించే వారి సంఖ్య తగ్గిపోతుందన్నారు. ఆ మంచిని, మంచి కోసం పని చేసిన వారిని, పని చేస్తున్న వారిని గుర్తించి మరికొంతమందిని నిజాయితీపరులుగా చేయాలనే ఆలోచనతోనే ఇలాంటి కార్యక్రమాలకు పునాది వేశామన్నారు.

సత్కారం పొందిన ఎమ్మెల్యేలు ఇలా..

1.ఎ.విఠల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, రామాయంపేట
2.కొండిగారి రాములు, మాజీ ఎమ్మెల్యే, ఇబ్రహీంపట్నం
3.కొమ్మిడి నర్సింహరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, భువనగిరి
4.బక్కని నర్సింహులు, మాజీ ఎమ్మెల్యే, షాద్ నగర్
5.డి.సురేందర్ రావు, మాజీ ఎమ్మెల్యేచ జగిత్యాల

ప్రజలకు సేవ చేయడమే తెలంగాణ సర్కార్ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

తొమ్మిదిన్నర సంవత్సరాలలోనే చేసిచూపించామని తెలిపారు. 2014కు ముందు సీసీరోడ్లు, డ్రయినేజీ వ్యవస్థ ఎంతో అధ్వన్నంగా ఉండేవని, కానీ ఇప్పుడు ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దామని వివరించారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో నాలాకు వచ్చే వరదతో వరద ముంపు సమస్య తీవ్రంగా ఉండేదని, నాలా అభివృద్ధి, నూతన వంతెన నిర్మాణం చేపట్టి వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చేశామన్నారు. గతంలో ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహించిన ముఖ్య మంత్రి, మంత్రులు కూడా చేయలేని అనేక ప్రజా సమస్యలను తాము పరిష్కరించామని పేర్కొన్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్నందున ప్రజా సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉన్నదని, ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, పీజీ రోడ్ అధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు కిషోర్, సెక్రెటరీ సంజయ్, గిలానీ, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, జైన్ సమాజ్ అధ్యక్షుడు యోగేష్ జైన్, తివారి, నవీన్ షా, ఆనంద్ పాటిల్, జగదీశ్ వర్మ, మోతిలాల్, ఉత్తమ కుమార్ రాజ్ పురోహిత్, గులాబ్ సింగ్ రాజ్ పురోహిత్, రమేష్, సురేష్, దీపక్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై మోడీ ప్రకటన చేయాలి

- జాజుల లింగంగౌడ్

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని బీజేపీ ప్రకటించడాన్ని బీసీ సంఘాలుగా స్వాగతిస్తున్నామని, అదే మాదిరిగా బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్యా,ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఓయూలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7న ఎల్.బి స్టేడియంలో జరిగే బీజేపీ బీసీల ఆత్మగౌరవ సభకు ముఖ్యఅధితిగా వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటన చేయాలని ఆయన అన్నారు. బీసీల జనగణన చేయాలని, బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసే విధంగా బీజేపీ ప్రకటన చేయాలని లింగంగౌడ్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈడిగ శ్రీనివాస్, మహేశ్ యాదవ్, నాగరాజు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయం ప్రారంభం

- పాల్గొన్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్ డివిజన్ సింగాడికుంట సమీపంలోని చోటూ భాయ్ షాప్ వద్ద నూతన బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్‌లు ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి బంజారాహిల్స్ డివిజన్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున హాజరయ్యారు.

ఓట్ల వ్యాపారాన్ని అరికట్టల్సిందే

- డబ్బు, మద్యం ప్రలోభాలపై కఠిన చర్యలు తీసుకోవాలి
- సీఈఓకు "ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక" విజ్ఞప్తి



నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేసే ఓట్ల వ్యాపారాన్ని పూర్తిగా అరికట్టాలని సీనియర్ జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాలతో కూడిన ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ప్రతినిధులు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక నాయకులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కే.కోటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అనంచిన్ని వెంకటేశ్వరరావు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, వెంకటేశ్వర్లు తదితరులు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వికాస్ రాజుని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఎన్నికలకు సంబంధించిన పలు విషయాలపై వీరితో సీఈఓ వికాస్ రాజ్ చర్చించారు. ఎన్నికల్లో ప్రజలు తమ ఓటును అమ్ముకోకుండా చైతన్యం కలిగించేందుకు, అదేవిధంగా రాజకీయ పార్టీలు డబ్బు, మద్యం ఇతర వస్తువులతో ప్రజలను ప్రలోభాలకు గురి చేయకుండా అడ్డుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో తమ వేదిక ద్వారా ప్రయత్నం చేస్తున్నామని, దీనికి ప్రభుత్వ యంత్రాంగం సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సీఈఓ వికాస్ రాజ్ మాట్లాడుతూ. ఎన్నికల్లో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరుగకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నామని, ఎక్కడైనా డబ్బు, మద్యం వంటివి పంపిణీ చేసినా, రవాణా చేసినా, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే ఏ ఇతర పనులకు పాల్పడినా కఠినమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. జర్నలిస్టులుగా ప్రజా స్వామ్య పరిరక్షణ వేదిక ద్వారా ఎన్నికలు సజావుగా జరిగేందుకు జర్నలిస్టులు తమకు సహకరించడం, ఓటర్లను చైతన్యవంతం చేయడం అభినందనీయని సీఈఓ వికాస్ రాజ్ అన్నారు.అనంతరం వేదిక సభ్యులు మీడియాతో మాట్లాడుతూ దేశంలో రానురాను ఎన్నికలు డబ్బుచుట్టే తిరుగుతున్నాయని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను అపహాస్యం చేసే విధంగా ఓట్ల వ్యాపారం నడుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను చైతన్యవంతం చేసి ఎన్నికల్లో జరుగుతున్న అక్రమాలను అడ్డుకోకపోతే భవిష్యత్ తరాలకు, ప్రజా స్వామ్యానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఎన్నికల సందర్భంగా జరిగే అక్రమాలను ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సోషల్ మీడియా ద్వారా తమ దృష్టికి తీసుకురావచ్చని, లేదంటే ఎన్నికల కమీషన్ ఇచ్చిన జీ-విజిల్ ఆప్, 1950 ఫోన్ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు.తెలంగాణ రాష్ట్ర డీజీపీని కలిసిశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక సభ్యులు రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డీజీపీ) అంజనీ కుమార్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలను జరుగకుండాశాంతియుత వాతావరణం లో ఎన్నికలు జరిగే విధంగాగట్టి చర్యలుతీసు కోవాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ద్వారాతాము ప్రజలను చైతన్యవంతం చేయడానికి చేస్తున్న కార్యక్రమాలకు పోలీసు యంత్రాంగం సహకరించాలని కోరారు. అందుకు డీజీపీ అంజనీ కుమార్ సానుకూలంగా స్పందించి వేదిక సభ్యులైన జర్నలిస్టు నేతలను అభినందించారు.

శివాజీ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-కంటోన్మెంట్

అన్నదాత సుఖీభవ అనే సిద్ధాంతంతో శివాజీ సేవా సంస్థ స్థాపించడం జరిగిందని, సంస్థ సభ్యులు గోపాల్ మధు తెలిపారు. ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 3వ వార్డు మట్ ఫోర్డ్ అంబేద్కర్ హాట్స్‌లో ఉచిత అన్నదాన కార్యక్రమన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శివాజీ సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ గత 50 వారాల నుంచి శివాజీ సేవాసమితి ఆధ్వర్యంలో ఈ ఉచిత అన్నదానాలు కార్యక్రమాలకు చేపట్టామని, ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందన్నారు. ఇప్పటివరకు వివిధ ఆస్పత్రులలో, అనాధ ఆశ్రమల దగ్గర ఉచితంగా అన్నదానాలను నిర్వహిస్తు న్నామన్నారు. సేవ సమితి సభ్యులకు దాతలు సహకరిస్తే ఇంకా ఎక్కువ మందికి అన్నదానాన్ని నిర్వహిస్తామన్నారు. అపోలో డాక్టర్ ఆంజనేయులు, దీపక్, శశిలు ముఖ్య అతిథిగా హాజరైన హాజరై అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.శివాజీ సేవా సమితి సభ్యులకు సహకరిస్తున్న ఆంజనేయులు దీపక్ శిష్యులను కమిటీ సభ్యులు శివాజీ బొమ్మలతో ఘనంగా సత్కరించారు. ఇంత గొప్ప సేవ కార్యక్రమాన్ని చేపడుతున్న శివాజీ సేవాసమితి వారికి అపోలో డాక్టర్ ఆంజనేయులు, దీపక్, శశిలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

అమీర్‌పేట డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

- ప్రారంభోత్సవంలో పాల్గొన్న తలసాని శ్రీనివాస్ యాదవ్
- బీఆర్ఎస్ పార్టీలో భారీ సంఖ్యలో చేరిన యువకులు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం అమీర్‌పేటలోని సత్యం థియేటర్ సమీపంలో నూతన పార్టీ కార్యాల యాన్ని ప్రారంభించారు. అనంతరం అమీర్‌పేట, బల్కంపేట, గంగుబాయి బస్తీలకు చెందిన సుమారు 120 మంది యువత మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కండువాలను కప్పి పార్టీలోకి వారిని సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో జరుగుతున్న అభి వృద్ధికి ఆకర్షితులై అనేకమంది బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీకి యువత చేరికతో తనకు కొండంత బలం వచ్చినట్లుగా ఉందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను తన కంటికి రెప్పలా కాపాడుకుంటానని మంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ నామన శేషకుమారి, డివిజన్ అధ్యక్షుడు హన్మం తరావు, జనరల్ సెక్రెటరీ సంతోష్, నాయకులు టిల్లు, కర్ణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సురేందర్ సింగ్, కుమార్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.



జరగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ విజయం తథ్యం

కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వెన్నెల

నవతెలంగాణ-కంటోన్మెంట్



ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం తథ్యమని తప్పకుండా అధికారంలోకి వస్తుందని కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వెన్నెల పేర్కొన్నారు. ఆదివారం మార్ట్‌పోర్ట్‌లోని తన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు బొల్లు కిషన్, సీనియర్ నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గ టికెట్ కోసం కాంగ్రెస్ తరపున పెద్ద పోటీ ఉన్న తనకు పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించడం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రచారంలో అందరినీ కలుపుకు పోతున్నానని త్వరలో ప్రచారాన్ని విస్తృతంగా చేస్తామని తెలిపారు తను గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు మోసం చేసిందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తుం దని ప్రజలకు అన్ని విధాలుగా మేలు చేస్తుం దని చెప్పారు. ఓటర్లు అభివృద్ధి చేపట్టే పార్టీకే ఓటేసి గెలిపించాలని ఈ సందర్భంగా డాక్టర్ వెన్నెల ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు

మనికేశ్వరీనగర్‌లో ఆస్పత్రి నిర్మాణానికి కృషి చేస్తా

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్
- కాంగ్రెస్‌లో పలువురు చేరికలు

నవతెలంగాణ-ఓయూ

మాణికేశ్వరీనగర్ బస్తీలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ స్థానికులకు హామీ ఇచ్చారు. తార్నాక డివిజన్ మానికేశ్వరీనగర్‌లో ఆదివారం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్తీలోని ఇంటింటికి తిరుగుతూ ఆయన కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను వివరించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ. అధికార పార్టీ ఎమ్మెల్యే బస్తీకి వస్తే అడ్డుకున్న జనం మాకు బ్రహ్మరథం పట్టారన్నారు. ఇదే మార్పుకు మా విజయానికి సంకేతమన్నారు. బస్తీలో తాగు, మురుగు నీటి సమస్యలు పెరిగిపోయా యన్నారు. సమస్యలను శాశ్వత పరిష్కరం చూపిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం టీడీపీకి చెందిన కొండల్ వెంకటేశ్వర్లు, వైఎస్సార్ టీపీ నాయకురాలు నియోజకవర్గ కన్వీనర్ శిల్పాచారి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా లాలపెట్ ఇంది రానగర్ బీ.కాలనీలో మహిళలు సంతోష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతకు ముందు సంతోష్ కుమార్ గాంధీ భవన్‌లో పార్టీ పెద్దల చేతుల మీదుగా బీఫామ్ ను అందుకు న్నారు.పార్టీ నాయకులు అమంనాథ్‌గౌడ్, అనిల్ కుమార్, వేముల శ్రీనివాస్, లాజరస్, నర్సింహ, లింగయ్య పాల్గొన్నారు.



దళితులను మోసం చేసి నెగ్గిన సీఎం కేసీఆర్



ఎమ్మెల్యే అభ్యర్థి విజయరెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

దళితులను మోసం చేసిన సీఎం దేశంలో ఎక్కడా ఉండరని ఖైరతాబాద్ నియోజకవర్గం కాం గ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విజయరెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని బంజారాహిల్స్ డివిజన్‌రోడ్ నెంబర్11, ఉదయ్ నగర్ కాలనీలో కాంగ్రెస్ 6గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడితే దళితుడ్ని ముఖ్యమంత్రి చేస్తానని తానే ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుని దళిత నాయకులను మోసం చేశార న్నారు. కెసిఆర్ అదే దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని గుంట భూమి కూడా ఇవ్వకుండా దళితులను మోసం చేశారని, పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి రూ.ఆరు లక్షల రూపాయలు ఇస్తామని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని కోరారు. పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని గుర్తు చేస్తూ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం విడుదల చేసిన 6 గ్యారెంటీలను కరపత్రం ద్వారా ప్రజలకు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజక వర్గంలోని మాజీ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు,బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీసీ సీఎం ప్రకటించటం హర్షణీయం

7న,ధన్యవాద సభ విజయవంతం చేయండి : మేకల సారాంగపణి



నవతెలంగాణ-ఓయూ

బీజేపీ ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమని బీజేపీ సికింద్రాబాద్ అభ్యర్థి మేకల సారంగపాణి అన్నారు. 7న ధన్యవాద సభను విజయవంతం చేయాలని మహంకాళి జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి సుక్క గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో లాలపెట్‌లో ఆదివారం జరిగిన సన్నాహక సమావేశంలో అన్నారు. రానున్న ఎన్నికల్లో అగ్రవర్ణాలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ లు పెద్దపీట వేసినట్లు, కేవలం బీజేపీ మాత్రం అన్ని వర్గాలకు సమన్యాయం చేసినట్లు చెప్పారు. బీసీలను సీఎం చేస్తున్నట్లు ప్రకటించిన బిజేపికి అన్నివర్గాల వారు ఓటు వేసి ఆశీర్వది ంచాలని కోరారు. ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుక్క గణేష్ ముదిరాజ్, ఓబీసీ నేతలు కార్యకర్తలు, బీజేపీ ఐదు డివిజన్స్ అధ్యక్షుడు బీజేపీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఆర్.కృష్ణ మూర్తి, కనకట్ల హరి,ప్రకాష్ శారద మల్లేష్, పాల్గొన్నారు.

మాగంటి గోపీనాథ్ ఎన్నికల ప్రచారం

హారతితో స్వాగతం పలికిన మహిళలు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ రెండవ రోజు ఆదివారం రహమత్ నగర్ డివిజన్లోని శ్రీ రామ్ నగర్, కార్మికనగర్, బ్రహ్మశంకర్ నగర్, ఓం నగర్, ఎన్ఎస్‌సీబీ నగర్, వినాయక్ నగర్, నవీన్ నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు అన్ని బస్తీలలో హారతి పట్టే ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ ప్రభుత్వం పనితిరు , డివిజన్‌లో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచారం చేసారు. నిరంతరం ప్రజల్లో తిరుగుతున్నాను వారి సమస్యలు అన్నీ తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించినట్లు తెలి పారు. అందుకే ఈ రోజు రహమత్ నగర్ డివిజన్‌లో ప్రజలు హారతులు ఇచ్చి స్వాగతిసున్నారన్నారు. ప్రతి గల్లీ ప్రతి గడప గులాబీమయంతో మరోకసారి ప్రజలు అందరూ కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయం అందజేయాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నా తనకు కూడా హ్యాట్రిక్ ఇస్తారని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సీఎం రెడ్డి, నజీర్, బషీర్, రవిశంకర్,చోటూ,విజయ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, బల్వాన్ సింగ్, సమీనా,రమాదేవి , సురేందర్, బస్సప్ప, రవి, రాములు, అబ్బయ్య, వీరయ్య, నందు, శివ,ఆనంద్, జగన్, బస్తీ నాయకులు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



నిరంతరం ప్రజాసేవలో ఉండి, ప్రజలందకీ అందుబాటులో ఉండే నాయ కులను ఎన్నుకోవాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయరెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లా డుతూ ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పే వారికి ఓటు అనే ఆయు ధంతో తగిన సమా ధానం చెప్పాలని ఆమె అన్నారు. ఓ వృద్ధురాలి ఆశీస్సులు తీసుకు న్నారు.



నవతెలంగాణ-బంజారాహిల్స్

బాలబాలికలకు ఆటల పోటీలు





నవతెలంగాణ-సిటీబ్యూరో

నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా ఓల్డ్ బోయిన్‌పల్లి సమతానగర్‌లో బాలబాలికలకు వివిధ రకాల ఆటలు పోటీలు 4,5 తేదీలలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో కాలనీకి చెందిన దాదాపు 100 మంది చిన్నారులు పాల్గొన్నారు. అత్యంత ఉత్సాహ భరితంగా ఈ పోటీలను యువత నాయకుడు పెండెంరాకేష్, మహిళ విభాగం ఉపాధ్యక్షురాలువి.సదాలక్ష్మిసంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు.మ్యూజికల్‌చైర్ టగ్‌ఆఫ్‌వార్ పాటల ఉప న్యాస పోటీలు మొత్తం 15 రకాల ఆటల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలు ఆద్యంతం బాల బాలికల తల్లిదండ్రుల ఆనందోత్సవాలు, పిల్లల కేరింతల మధ్య ఘనంగా జరిగాయన్నారు. సమతా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌కార్యదర్శి గొట్టిపాటి నాగేశ్వరరావు ఉపాధ్యక్షుడు దండంరాజు రాంచందర్‌రావు సహాయ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి నితిన్ పిటి వి రామకృష్ణ మహిళా కార్యవర్గ సభ్యులు రేణుక ప్రమీల స్రవంతి మీనాక్షి సుధ తదితర కార్య వర్గ సభ్యులు పర్యవేక్షించారు. కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఈ ఆటోల పోటీలు తిలకించారు. చిన్నారులను దీవించి దేశ వ్యాప్తంగా పోటీలకు సంసిద్ధులు కావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు 11న ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి బహుమతి ప్రదానం చేస్తారన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
సోమవారం | నవంబర్ 06, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌ను గెలిపించాలని నాయకుల ప్రచారం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఆదివారం 135 డివిజన్ వెంకటాపురంలోని యాదమ్మనగర్, శివనగర్‌లో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో పేదల కోసం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మోహన్, మల్లెల శివ, కృష్ణ గౌడ్, నిమ్మ అశోక్ రెడ్డి, భాస్కర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న విశాల్ గౌడ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

దుండిగల్ గ్రామంలో, లద్దిపీర్ల నర్సింగ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుండిగల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సమావేశానికి, వారి యొక్క ఆహ్వానం మేరకు, ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి.విశాల్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సింగ్ గౌడ్ మాట్లాడుతూ గతంలో కె. యం.ప్రతాప్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉన్నప్పుడు, వారు చేసిన పనులను గుర్తు చేశారు. ప్రతాప్ కాంగ్రెస్ పార్టీలోకి రావడం, కాంగ్రెస్ పార్టీకి వెయ్యి ఏనుగుల బలం వచ్చిందన్నారు. ఈ సందర్భంగా కె.యం. ప్రతాప్‌కి, విశాల్‌కి దుండిగల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున శుభాకాంక్షలను తెలుపుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు విశాల్‌ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్.బిక్షపతి, శంకరయ్య, జే మల్లేష్, నాగార్జున, పి.శ్రీశైలం, పి నరేందర్, ఎల్. టింకు గౌడ్, ఉదయ గౌడ్,

కాంగ్రెస్‌లో చేరిన తెలుగుదేశం పార్టీ నాయకుడు



సత్యనారాయణ యాదవ్

నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతోనే తన ప్రయాణమని ఉదారి సత్యనారాయణ యాదవ్ అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్‌కి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉదారి సత్యనారాయణ యాదవ్, ఆదివారం ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉదారి సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ 1994 నుండి తెలుగుదేశం పార్టీ వీడకుండా నిబద్ధతగా పార్టీ లైన్లోనే ఉన్న తాను మైనంపల్లి హనుమంతరావు కోసం తెలుగుదేశం పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని స్పష్టం చేశారు. తాను మల్కాజిగిరికి చేస్తున్న అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ మైనంపల్లి గెలవాలన్నారు. రాబోయే ఎలక్షన్స్‌లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని కాలనీ వాసులను, ప్రజలను, కోరారు. ఈ కార్యక్రమంలో భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు హేమంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ సాగర్, కార్యదర్శి కృష్ణంరాజు, శశికాంత్, లక్ష్మణ్ యాదవ్, రామారావు, రవీందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



దూలపల్లి ప్రశాంత్ నగర్‌లోని ఎన్‌ఆర్‌కే ఇంజనీరింగ్ వర్క్స్ కంపెనీలో పలు కంపెనీల యాజమాన్యాలు, స్థానికులతో కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ సమావేశమయ్యారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మద్దతిచ్చి తనను గెలిపించాలని కోరారు. జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియాలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణంరాజు , లక్ష్మీపతి రాజు, సత్యనారాయణ రాజు , గణపతి రాజు, శ్రీనివాస్ రాజు , ఏడుకొండలు, రాజేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఆఖండ మెజార్టీతో గెలిపించాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదివారం పలు ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ముందుగా కూకట్‌పల్లిలోని మాధవరం వెంకయ్య అపార్ట్ మెంట్‌లో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని జరిగిన అభివృద్ధిని వివరించారు. అనంతరం ఉప్పర సంఘం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు చేసిన అభివృద్ధికి ఆనందం వ్యక్తం చేస్తూ తమ పూర్తి మద్దతు ముఖ్యమంత్రి కేసీఆర్ , ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి ఉంటుందని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మూసాపేట్‌లోని మైస్టిక్ హిల్స్.. జనతా నగర్ మూసాపేట, శక్తి నగర్‌లోని వివిధ సంఘాలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ, ఎప్పటికప్పుడు వారి సమస్యలను తెలుసుకుని ప్రతి ఇంటికి మంచినీరు అందేలా చూడలన్నారు. సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, దళిత బంధు ఆసరా పింఛన్లు, సీఎం రిలీఫ్ ఫండ్ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి కార్యక్రమాలతో నియోజకవర్గంలోని ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటామన్నారు. ఎమ్మెల్యేని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, పగుడాల బాబురావు డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్‌పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి నియోజకవర్గంలో చేసిన వివిధ అభివృద్ధి పనులు సామాజిక సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను వీడి అనేక మంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ మల్కాజిగిరి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఆదివారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్‌లో కుతాడి గోపినాథ్ ఆధ్వర్యంలో కుతాడి టింకు, పవన్, టింకు యాదవ్, రాజేష్, రాము, గజేందర్ యాద వ్, సందీప్, నిరంజన్, శివతో పాటు సుమారు 100మంది హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఈ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతో మల్కాజిగిరిలో కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలవబోతుందన్నారు. మల్కాజిగిరిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగవంతం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోతే సాయికుమార్, చిత్ర గోకుల్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎన్నికల కార్యాచరణ పై టీడీపీ సమావేశం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

తెలుగుదేశం పార్టీ కూకట్‌పల్లి121, వివేకానంద నగర్ 122 డివిజన్‌లకు చెందిన టీడీపీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ నెల జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భవిష్యత్తు కార్యచరణ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, టీడీపీ ఇన్‌చార్జి శ్రీరామోజు శివకుమార్, తెలుగుదేశం పార్టీ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాతూరి వెంకట్రావు, చేవెళ్ల పార్లమెంట్ నాయకులు ఎన్ఎస్ రాజు, డివిజన్ అధ్యక్షులు వెంకటయ్య జనరల్ సెక్రెటరీ ఆంజనేయులు, వెంకట్రావు, మురళిరులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కృషి చేసే పార్టీ బీఆర్ఎస్



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లోని 25 వ డివిజన్ ఎన్టీఆర్ పార్క్ వద్ద ఆదివారం భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రజా ఆశీర్వాద సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ వివేకానంద్, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌లు హజరయ్యారు. ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రగతినగర్ 26వ డివిజన్ కార్పొరేటర్ రాఘవేంద్రరావు, స్థానిక డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ ఆవుల ఎల్లయ్య, ఆల్విన్ మాజీ ఎంప్లాయిస్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సమావేశంలో పాల్గొన్నారు. డివిజన్ పరిధిలో పలువురు సీనియర్స్, యువకులు, మహిళలు భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువా కప్పి అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మేయర్, ప్రజాప్రతినిధులు, సభ్యులు మాట్లాడుతూ... కేసీఆర్ సారథ్యంలో సాధించిన ప్రగతిని తెలియజేశారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు,ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమాభివృద్ధి పథకాలు, వివిధ కార్యక్రమాలు వంటివి వివరించారు. తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి గెలిపిస్తామని తమ మద్దతు వివేకానందుకే ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్స్, టీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘ అధ్యక్షులు, వివిధ సంఘ నాయకులు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

c
m
y
k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
సోమవారం | నవంబర్ 06 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌లో రోజురోజుకీ పెరుగుతున్న ఆదరణ..



కె.పి. వివేకానంద్
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని బీజేపీ సీనియర్ నాయకులు, కాశి విశ్వేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ చైర్మెన్ బిజ్జిలి సాంబయ్య , బిజ్జిలి నరసింహ , బిజ్జిలీ శ్రీకాంత్ , కమధుల శ్రీనివాస్, కమదుల యువరాజ్, పొగడ్తి వాసు ఆదివారం ఎమ్మెల్యే నివాసం వద్ద కార్యాలయంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నదీమ్ రాయి, ఏసు, బలరాం రెడ్డి, శ్రీనివాస్, 132 డివిజన్ ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కేపీ వివేకానంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం 129 డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీ వెల్ఫేర్ అధ్యక్షులు చేక్క సురేష్ బాబు అధ్వర్యంలో సమావేశంలో ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు, బస్తీ కమిటీ సభ్యులు, కాలనీవాసులు ఏకగ్రవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు ఆలోచించే తత్వం లేదు

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాంగ్రెస్, బీజేపీ తమ పబ్బం గడుపుకోవడమే కానీ ప్రజల గురించి ఆలోచించే తత్వం లేదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం కేపిహెచ్‌బీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కాపుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో నివసిస్తున్న కాపు సోదరులు తనను ఎప్పుడూ సొంత తమ్ముడు భావించి అఖండ మెజారిటీతో గెలిపించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కులాలు, మతాలు అతీతంగా అందరం అన్నదమ్ముల వలే కలిసి ముందుకు వెళుతున్నామన్నారు. అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచ స్థాయి నగరాల్లో హైదరాబాద్ మహానగరాన్ని పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పాలించిన రోజులు కూడా ఎలా ఉన్నాయో హైదరాబాద్ వాసులు గమనించారని అన్నారు. ఈ పదేండ్ల కాలంలో ఎటువంటి సంఘటనను చోటుచేసుకోకుండా అందరం ఆప్యాయంగా శాంతిభద్రతలు నడుమ జీవిస్తున్నా



మని అన్నారు. తమ పూర్తి మద్దతు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ప్రకటిస్తూ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్ ,పగుడాల బాబురావు, కేపీహెచ్‌బీ ఇన్‌చార్జ్ అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, హెచ్ఎం మూర్తి, శ్రీనివాసరావు, రమణ ప్రసాద్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎరుకల జాతిని గౌరవించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది



మంత్రి హరీశ్ రావు
నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి మెట్రో పార్క్‌లో ఎరుకుల ఆత్మ గౌరవ సభలో మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ... రూ. 60 కోట్లలతో ఎరుకల ఎంపవర్ స్కీమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎరుకల జాతిని గౌరవించి, ఆరాధ్య దైవం అయిన నాంచారమ్మను గౌరవించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. ఎమ్మెల్సీగా సత్తన్ననీ శాసన మండలికి పంపిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. నేడు రాములన్నను మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు. అలాగే రూ. 5కోట్లతో నిజాపేటలో ఆత్మ గౌరవ భవనం నిర్మించామన్నారు. గత కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ఏం చేశాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు ,మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి వాసులు చింతల సాయి యాదవ్ ఆధ్వర్యంలో మనోజ్, అభిషేక్ గౌడ్, మహేష్, చింతల యాదగిరి, మహేష్, జగన్నాధం, బబ్లూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో భాగంగా డప్పు నరేందర్ (ప్యాక్స్ డైరెక్టర్), డి.శ్రీనివాస్ (సీనియర్ నాయకులు), నాగరాజు, గడ్డం ప్రసాద్, తిరుపతయ్య తదితరులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

విశాల్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు, పేదవారు ఇండ్లు నిర్మించుకోవడానికి ఇస్తామన్న మూడు లక్షల రూపాయలు, అందించడంలో వైఫల్యం చెందినందుకు,129 సూరారం డివిజన్ పరిధిలోని, కళావతి నగర్‌లో, బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 300 మంది కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి.విశాల్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ఉండు విల్సన్, పల్లపు మహేందర్, ఆలకుంట్ల శ్రీనివాస్, దినేష్, బాలామణి, శాంతి కుమారి, గీత, అంజలి, అచ్చమ్మ పాల్గొన్నారు.

తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



మైనంపల్లి వాణి హన్మంతరావు
నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మైనంపల్లి వాణి హన్మంతరావు అన్నారు. ఆదివారం ఆమె మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్‌కెహెచ్ కాలనీలోని అష్ట లక్ష్మి దేవస్థానం నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఓటర్లను కలిసి చేతి గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావును గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలే కాంగ్రెస్ గెలిపించబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తుందని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యకర్తలు, కాలనీ పెద్దలు, కాలనీవాసులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భట్రాజు కులస్తుల సంక్షేమానికి కృషి



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని భట్రాజు కులస్తుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కే పి. వివేకానంద్ అన్నారు. ఆదివారం సాయంత్రం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ ,సంజయ్ గాంధీనగర్‌లో గల భట్రాజు కులస్తుల సంఘ భవనంలో మేడ్చల్ జిల్లా భట్రాజు సంఘం, నియోజకవర్గ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో కులస్తులు ఏర్పాటుచేసిన "ఆత్మీయ సమ్మేళన" సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం భట్రాజు కులస్తుల పక్షపాతి అని సమాజాభివృద్ధిలో పండితుల పాత్ర పోషిస్తూ సమాజ నిర్దేశకులుగా ఎంతో ప్రాచుర్యం ఉన్న భట్రాజు అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఆ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కూరపాటి కరుణాకర్ రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు తమ భట్రాజు కులస్తులు 600 కుటుంబాలతో మూడు వేల జనాభా ఉన్నారని ఆర్థికంగా వెనుకబడి జీవనం కొనసాగిస్తున్నారని ,తమకు శాశ్విత సంఘ భవనం నేటి వరకు లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తమ కులస్తులు జరగబోయే ఎన్నికల్లో అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలను ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరిస్తారని ఈ ప్రాంతంలో శాశ్వత సంఘ భవనం కోసం తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. పెన్షన్లు, కుట్టు మిషన్లు, డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు అర్హులైన బట్రాజు కులస్తులకు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కులస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా తప్పక గెలుస్తారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సాహితీ కార్యదర్శి రేవతినంద్ భట్, మహిళా ఉపాధ్యక్షురాలు భల్లం ఉషారాణి, మేడ్చల్ జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి లోలభట్టు కృష్ణంరాజు, కార్యనిర్వాహక కార్యదర్శి కూరపాటి శ్రీరామరాజు, ప్రచార కార్యదర్శి సరస్వతి నరేందర్ రాజు, నియోజకవర్గ అధ్యక్షులు తంగేళ్ల రాధాకృష్ణ భట్, ప్రధాన కార్యదర్శి సరికొండ పాపరాజు, సభ్యులు సరికొండ శ్రీనివాసరాజు, పి.జనార్దన్ రాజు, తదితరులు కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
సోమవారం | నవంబర్ 06, 2023 | www.navatelangana.com

కీసరలో ఘనంగా బోనాల వేడుకలు



నవతెలంగాణ-కీసర

కీసర మండల కేంద్రంలో బోడ్రాయి పూనం ప్రతిష్ట వేడుకల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన బోనాల వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెలించుకున్నారు. చాలా ఏండ్ల తర్వాత కీసర మండల కేంద్రంలో బొడ్రాయి, బోనాలు వేడుకలు జరగడంతో వివిధ ప్రాంతాల ప్రజలతో కోలాహలంగా మారింది.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించండి



▸ కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-కీసర

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లిలో వివిధ పార్టీల నాయకులు వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. బీఆర్ఎస్ చేస్తున్న అవినీతిని ఎండగట్టాలంటే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ జిల్లాలో భూకబ్జాలకు పాల్పడుతూ ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లోల కుమార్, కౌన్సిలర్ సరితా రమేష్, పంగ హరిబాబు, భూమయ్య, బాలరాజ్, శ్రీశైలం, విగ్నేష్, ఓం ప్రకాష్ గౌడ్, బలరాం, భిక్షపతి ,అశోక్ ఉన్నారు.

మల్లారెడ్డిపై ప్రజలకు నమ్మకం లేదు



▸ మేడ్చల్ జిల్లా బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శికొత్త కిషోర్ గౌడ్

నవతెలంగాణ-బోడుప్పల్

మల్లారెడ్డిపై ప్రజలకు నమ్మకం లేదని మేడ్చల్ జిల్లా బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శికొత్త కిషోర్ గౌడ్ అన్నారు. ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్‌లో అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ మానిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలు విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డి, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పార్కుల కబ్జాలు, అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ నాయకులు, అనుచరులు మాత్రమే లబ్ది పొందారని తెలిపారు. అర్హులైన వారికి అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని వర్గాలకు సమ న్యాయం జరగాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని, అందుకు హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

పేకాట రాయుళ్ల అరెస్టు.. నగదు స్వాధీనం

నవతెలంగాణ-బోడుప్పల్

గుట్టు చప్పుడు కాకుండా ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న పలువురుని అరెస్టు చేసిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. మేడిపల్లి సీఐ పీ.సైదులు తెలిపిన వివరాల ప్రకారం మేడిపల్లి పీఎస్ కమలానగర్‌లోని ఓ ఇంట్లో కొంత మంది గుట్టు చప్పుడు కాకుండా పేకాట అడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఆ ఇంటిపై దాడిచేసిన పోలీసులు విక్రమ్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బాలచందర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సతీష్ చంద్రారెడ్డి, బాలకృష్ణరెడ్డిలను అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి రూ.1,19,860 నగదు, ఆరు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మేడ్చల్ నుంచి మల్లారెడ్డిని తరిమికొట్టాలి



▸ కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌ను గెలిపించి, అవినీతి మల్లారెడ్డిని తరిమికొట్టాలని కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం మూడుచింతలపల్లి మండల అధ్యక్షుడు నర్సింహులు యాదవ్ ఆధ్వర్యంలో ఉద్ధమర్రి, ఊషారుపల్లి, కేశవపూర్, ఆద్రాస్‌పల్లి గ్రామాల్లో గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ. .కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి మండలానికి, మున్సిపల్, కార్పొరేషన్‌లకు ఇంటర్, డిగ్రీ కాలేజీలు, ప్రభుత్వ దవాఖానాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. మల్లారెడ్డి మేడ్చల్‌కు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఓటమి భయంతో కుల సంఘాలు, ఆలయాలకు డబ్బులిచారని, ఆ డబ్బు ప్రజలదేనని ఆరోపించారు. కార్యక్రమంలో శామీర్‌పేట అధ్యక్షుడు యాష్కి శంకర్‌గౌడ్, ఎంసీపల్లి వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మాపూర్ ఉపసర్పంచ్ వైద్యనాథ్, ఎంపీటీసీ అఖిలేష్, నాయకులు మహేందర్‌రెడ్డి, జగన్నాథం, శశిధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సింహులు, మాజీ సర్పంచ్ యాదగిరి, ఆద్రాస్‌పల్లి గ్రామ అధ్యక్షుడు నగేష్ తదితరులున్నారు.

ఎస్సీ వర్గీకరణ విశ్వరూప సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-జవహర్‌నగర్

సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో నవంబర్ 11న జరిగే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జవహర్ నగర్‌లోని ఎంజెఎఫ్ ఏర్పాటు చేసిన సన్నాహక సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి విశ్వరూప మహాసభ కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ విశ్వరూప మహాసభకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్న సందర్భంగా పెద్ద సంఖ్యలో సభకు హాజరై విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంజెఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు అశోక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబు , రాష్ట్ర కార్యదర్శులు నరేందర్, భిక్షపతి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, జవహర్ నగర్ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ తదితరులున్నారు.

వజ్రేష్‌యాదవ్‌ను గెలిపించాలని ప్రచారం



నవతెలంగాణ-జవహర్‌నగర్

అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాలకు సమాన న్యాయం జరుగుతుందన్నారు. గడప గడపకూ ఆరు ఉచిత గ్యారెంటీలు వివరించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పై ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తుందన్నారు. బీఆర్ఎస్ చేసే మోసాలను గ్రహించి కాంగ్రెస్‌కు ఓటు వేసి కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలన్నారు. మంత్రి మల్లారెడ్డికి ఓటమి ఖాయమైందని చెప్పారు.

ప్రతి ఒక్కరికీ సామాజిక స్పృహ ఉండాలి

యువ నాయకులు క్యాతం మధుకృష్ణ



నవతెలంగాణ-శామీర్‌పేట

ప్రతి పౌరుడు సామాజిక స్పృహ కలిగి ఉండాలని యువ నాయ కులు క్యాతం మధుకృష్ణ అన్నారు. ఆదివారం మూడు చింతలపల్లి మండ లంలోని లక్ష్మాపూర్ గ్రామంలో క్యాతం మధు కృష్ణ ఆధ్వర్యంలో యువత స్వచ్ఛ లక్ష్మాపూర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా లక్ష్మాపూర్ రింగ్ రోడ్ నుంచి తిమ్మాపూర్ రోడ్ మాజీ సర్పంచ్ స్వర్గీయ క్యాతం కృష్ణమూర్తి వ్యవసాయక్షేత్రం వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాగరాజు, శ్రీనివాసచారీ, నర్సింగ్‌రావు, గోపాల్, మహేష్, గోపి, కరుణాకర్, శ్రీహరి, రాకేష్, పాండు, రాజు, సాయికిరణ్, రతన్, సంతోష్‌గౌడ్, వేణు, రవి, కార్తీక్, అక్షయ్ తదితరులున్నారు.

కాంగ్రెస్‌లోకి ఎల్లంపేట సర్పంచ్ మేకల వెన్నెల రామకృష్ణుడు, ఎంపీటీసీ కుమార్ యాదవ్ ?





నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట బీఆర్ఎస్ సర్పంచ్ మేకల వెన్నెల రామకృష్ణుడు, ఎంపీటీసీ కుమార్ యాదవ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు సమాచారం తెలుస్తోంది. ఈ విషయంపై ఆదివారం వివరణ కోరగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో చర్చలు కొనసాగుతున్నాయని పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీటీసీ కుమార్ యాదవ్ సుధీర్‌రెడ్డికి ప్రధాన అనుచరుడిగా కొనసాగుతున్నారు. సుధీర్‌రెడ్డి పిలుపుమేరకే కాంగ్రెస్‌లో చేరెందుకు సముకుతతో ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమ నాయకులంతా ఒక తాటిపైకి వస్తే లక్ష్యాన్ని సాధించడానికి సులువు అవుతుందని సుధీర్‌రెడ్డి బీఆర్ఎస్‌లోని తన అనుచరులకు సంకేతాలు పంపిస్తున్నట్లుగా తెలుస్తోంది.

ఘనంగా నెర్థం భాస్కర్ గౌడ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ ఉప్పల్

బీఆర్ఎస్ నాయకులు నెర్థం బాలయ్య భాగ్యలక్ష్మి సేవా సంస్థ చైర్మెన్ నెర్థం భాస్కర్‌గౌడ్ జన్మదిన వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి, బండారి లక్ష్మారెడ్డిలు భాస్కర్‌గౌడ్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం భాస్కర్‌గౌడ్‌తో కలిసి మొక్కలు నాటారు.

మేరు సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బొంతు శ్రీదేవి



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి ఇండస్ట్రియల్ భవనంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ మేరు సంఘం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆత్మీయ సమ్మేళనంలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు. ఆమె వెంట ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్, మేరు సంఘం జిల్లా నాయకులు, చర్లపల్లి డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

బండారి గెలుపే లక్ష్యంగా పని చేయాలి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎన్నికల ఇన్‌చార్జి శ్రీధర్‌రెడ్డి, అన్నారు. ఆదివారం మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని బూత్ కమిటీల సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త గెలుపే లక్ష్యంగా బాధ్యతతో గెలుపు కోసం కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. బూత్ కమిటీ సభ్యులందరూ తమకు కేటాయించిన ఒక్కొక్కరికి 100 ఓట్లకు సంబంధించి ఆ కమిటీ సభ్యులు ఓటర్లను కలుస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఈ 20 రోజులల్లో ప్రతి ఒక్క కమిటీ సభ్యుడు ప్రతి ఇంటిని 20 నుండి 25 సార్లు కలవచ్చని తెలిపారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం పని చేస్తూ మీ నాయకత్వాన్ని నిరూపించుకునే అవకాశం వచ్చిందన్నారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ..బండారి లక్ష్మారెడ్డి గెలుపుకు సమర్ధవంతంగా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్, డివిజన్ సెక్రటరీ మధు ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు డివిజన్ బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బండారికి మద్దతుగా బొంతు శ్రీదేవి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ కుషాయిగూడలో చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుపై ఓటు వేయాలని,కేసీఆర్ ప్రభుత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అంటూ ఓటర్లకు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కవి దాశరథి కృష్ణమాచార్యకు నివాళి



నవతెలంగాణ-కాప్రా

ప్రముఖ కవి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దాశరథి కృష్ణమాచార్య 25వ వర్ధంతి సందర్భంగా ఆయన సంస్మరణ సభను తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ, ఈసీఐఎల్ రిటైర్డ్ ఏజీఎం వెంకటసుబ్బయ్య , దాశరధి కృష్ణమాచార్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి ఘటించారు. అనంతరం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. దాశరధి కృష్ణమాచారి తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజలను చైతన్య పరచడం కోసం అనేక రచనలు చేశారని తెలిపారు. తన 19వ ఏట జైలు జీవితం గడిపారని పేర్కొన్నారు. ఆయన రాసిన ఆ చల్లని సముద్ర గర్భం.. గీతం కలకాలం నిలిచి ఉంటుందన్నారు. అగ్ని ధార లాంటి అనేక రచనలు చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంస్కృతిక శాఖ బాధ్యులుగా నియమించిందన్నారు. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం, సాయిధ పోరాటంలోనూ సాంస్కృతిక రంగంలో ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ ఆయనను సజీవంగా నిలుపుతుందని చెప్పారు. కార్యక్రమంలో కోమటి రవి, ఉన్నికృష్ణన్, శ్రీనివాస్, ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మౌనమేలనోయి "మల్లన్న"





- ఎన్నికల ప్రచారంలో కనబడని జోష్
- సంక్షేమ పథకాలే తప్పా.. అభివృద్ధి ఏం చేశారో చెప్పలేని వైనం
- అడుగడుగునా అడ్డుకుంటున్న ప్రజలు
- ఓటెయ్యకండి అంటూ విసుక్కున్న మంత్రి

నవతెలంగాణ-బోడుప్పల్

మంత్రి మల్లారెడ్డి ఎన్నికల ప్రచారంలో మునుపటి జోష్ కన్పించడం లేదు. సమస్యల పరిష్కారంలో విఫలం కావడంతో ప్రచారంలో అడుగడుగునా ప్రజలు అడ్డుకుంటున్నారు. వారికి శాంతియుతంగా సమాధానం చెప్పాల్సిన మంత్రి మీ కాలనీకి రాను.. నాకు మీరు ఓటేయ్యకండి అంటూ ఓటర్లపై విసుక్కుంటున్న తీరు చూస్తుంటే మల్లారెడ్డికి ఏమైందని సొంత పార్టీ నాయకులే అవాక్కవుతున్నారు.

ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బోడుప్పల్,పీర్జాదీగూడ కార్పొరేషన్ల పరిధిలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్న మల్లారెడ్డిని వివిధ కాలనీల ప్రజలు అడ్డుకున్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని చింతల చెరువు నుంచి వెలువడే కలుషిత జలాలను మా కాలనీలకు వదలడంతో దుర్వాస వస్తుందని పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ అయోధ్యనగర్, ప్రగతినగర్, చెంగిచెర్ల హిమగిరి కాలనీల ప్రజలు మల్లారెడ్డిని సమస్యలపై నిలదీశారు. దీంతో మల్లారెడ్డి కాలనీ వాసులతో మాట్లాడుతూ.. చింతల చెరువు నుండి మురుగు నీటిని వదిలిన విషయం తనకు తెలియదని తెలిపారు. మీటింగ్ అయ్యాక వస్తానని, ఒకవేళ రాకుంటే మీ కాలనీల ప్రజలు నాకు ఓటేయ్యకండని చెప్పి అక్కడి నుండి జారుకున్నారు. మల్లారెడ్డి మాటలు చెప్పడానికే సరిపోతాడని , సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ వెనుకంజలో ఉంటాడని వాపోయారు.

నియోజకవర్గానికి చేసిందేమిటి?

మల్లారెడ్డి మాట్లాడితే కాళేశ్వరం, ఆసరా ఫించన్, కల్యాణలక్ష్మి అంటూ సంక్షేమ పథకాలు చెబుతున్నారే తప్పా.. ఎమ్మెల్యేగా ఈ ప్రాంతానికి ఏం చేశారో చెప్పేందుకు ఇబ్బంది పడుతున్నారు. ఆయన చేసింది ఏమీ లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. దీనికితోడు మంత్రిపై వ్యతిరేకత, నేతల మధ్య సయోధ్య లేకపోవడం ప్రచారంపై ప్రభావం చూపుతుందని విశ్లేషకులు అంటున్నారు.

మరోసారి అవకాశం ఇవ్వండి : మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని మరింతగా అభివృద్ధి చెయ్యాలంటే మరోసారి అవకాశం ఇవ్వాలని మల్లారెడ్డి కోరారు. ఆదివారం జంట కార్పొరేషన్ల పరిధిలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొని మాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ బోడుప్పల్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, పీర్జాదీగూడ అధ్యక్షుడు దర్గా దయాకర్‌రెడ్డి, బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, పీర్జాదీగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్లు కుర్ర శివకుమార్ గౌడ్, కొత్త లక్ష్మీ రవి గౌడ్, కార్పొరేషన్ల కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఒక్కో బైక్‌కు రూ.500.. ఒక్కో కార్పొరేటరుకు 50మంది

ఆదివారం నిర్వహించిన బైక్ ర్యాలీని విజయవంతం చేయడానికి బీఆర్ఎస్ నేతలు శ్రమకోర్చారు. బైక్ ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చిన వారికి రూ.500 ముట్ట చెప్పారు. దీనికి జంట కార్పొరేషన్ల కార్పొరేటర్లకు యాబై చొప్పున టార్గెట్ పెట్టారు. బైక్ ర్యాలీలో పాల్గొన్న వారికి కార్పొరేటర్లు ముందుగానే టోకెన్ ఇచ్చి ర్యాలీ అనంతరం వారికి నగదు అందచేశారు.

'ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్‌ను ఓడించాలి'



నవతెలంగాణ-కాప్రా

ప్రజలను, కర్షకులను మోసం చేసిన బీఆర్ఎస్‌ను ఓడించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీ.ఎస్. బోస్ పిలుపునిచ్చారు. సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ వర్గ ముఖ్య నేతల సమావేశాన్ని ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి పి. రామ్ నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వీ.ఎస్.బోస్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రజల ప్రయోజనాలను పక్కన పెడుతూ, స్వార్థ కుటిల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. ప్రజలను మోసం చేస్తూ మతోన్మాద బీజేపీ, ఎంఐఎం కనుసన్నల్లో నడుస్తున్న బీఆర్ఎస్‌ను రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజల జీవన స్థితిగతులు మెరుగు పడకుండా అభివృద్ధి ఎలా సాధిస్తామో బీఆర్ఎస్ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ నేతలకు ఇస్తూ నిజమైన లబ్ధిదారులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీజేపీకి బీటీమ్‌గా ఉన్న బీఆర్ఎస్‌ను ఓడించడానికి ప్రజలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మతోన్మాదానికి, అవినీతి పాలనను అంతమొందిస్తామన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి, ఉప్పల్ నియోజకవర్గ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.శంకర్ రావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్, సీపీఐ కాప్రా పట్టణ కార్యదర్శి లక్ష్మీ నారాయణ, సీపీఐ నేతలు ఎల్లేష్, నర్సింహ, భిక్షపతి, నర్సింగరావు, బాబూరావు, మిరియాల సాయిలు, కృపాకర్, పరమేష్, సాయిలు, సద్దాం ఉన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు: భద్రారెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మెన్ చామకూర భద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చౌదరిగూడ సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్, ఎంపీటీసీ పులికంటి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్‌టీపీ రాష్ట్ర నాయకులు ఏనుగుల భాస్కర్‌రెడ్డి, మండల కన్వీనర్ కోట్ల చక్రధర్‌రెడ్డితో పాటుగా వందమంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా భద్రారెడ్డి మాట్లాడుతూ..బీఆర్ఎస్ మ్యానిఫెస్టో లో మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలను ప్రకటించారని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి కొండల్‌రెడ్డి, ఉపసర్పంచ్ మహేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్, వార్డు సభ్యులు స్వామిదాస్, లక్ష్మణ్‌గౌడ్, శంకర్ ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్
HMDA

సోమవారం | నవంబర్ 06, 2023 | www.navatelangana.com

మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ కం ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో ఒంగోలు.

FCOP NO 78/2023

బిట్వీన్

పల్లపు లోకేష్ ...పిటిషనర్

మరియు

పల్లపు రేణుక ....రెస్పాండెంట్

To,

పల్లపు రేణుక భర్త లోకేష్ వయసు 30 సంవత్సరాలు హిందూ గృహిణి D/o. తన్నీరు వెంకయ్య H.No19-164/1E(1) ప్లాట్ నెంబర్ 351-23,జోషి నగర్ కాలనీ, సికింద్రాబాద్, రంగా రెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రం

పై నెంబర్ పిటిషన్ లో కోర్టు వారు నీకు నోటీసులు పంపగా నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు కావున కోర్టు వారు నీకు నోటీసు నిమిత్తం తేదీ 20-11-2023 కువాయిదా వేసి ఉన్నారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన కోర్టులో నీవు స్వయంగా గాని లేదా నీ ఏజెంట్ ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలువుకొనగలరు లేనిచో కోర్టు వారు కేసును నీ పరోక్షమున తీర్మానించబడును కోర్టు వారి ఉత్తర్వులు మేరకు

ఇట్లు
మేకల రామమూర్తి
అడ్వకేట్,ఒంగోలు,
ప్రకాశం జిల్లా

IN THE COURT OF THE CUM X ADDL. CHIEF JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD

M.V.O.P.NO. 2788 OF 2021

Beaten:

smt.Ayesha Khatoon & another ...claimants

AND

Mohd. Naser Khan & others ..Respondents/Respondents

NOTICE

To,

Kylas Vikram Kumar, S/o Late Sri Kumara Swamy, H.No.6-4-45, Sardar Bazar. Bolarum Secunderabad (Respondent N0.2)

Please take notice that the above.named claimants have filed the case against you for gran compensation on account of deanth of late Mohd.Amer Khan in a motor vehicle accident.

that the above case is posted to 01-12-2023 at 10:30 Am for your appearance. if you fail to attend before the Hon'ble Court on the above said date and time , the case will be decided in your absence,as per law.

BY ORDER OF THE COURT

T. VISHWARUPA CHARY
ADVOCATE
101, 1st Floor, Harikrishna Residence.H .No.11-10-1 / A, Vijayapuri Colony, Road No.1, Kothapet, Hyderabad- 35

IN THE COURT OF THE CUM X ADDL. CHIEF JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD

M.V.O.P.No. 1052 OF 2020

Beaten:

Smt.S.Navaneetha & another ...Claimants

AND

Rahib Ali & others ..Respondents/Respondents

NOTICE

To,

M/s /Sri Smmakka Sarakka concrete, Rep by Prop ,Kuna Dinesh Kumar Goud, Sy.No.166/9, Bowrampet,Quthbullapur, Medchal Malkajgiri District. (Respondent N0.2)

Please take notice that the above.named claimants have filed the case against you for gran compensation on account of deanth of late S.Ashok Kumar in a motor vehicle accident.

that the above case is posted to 01-12-2023 at 10:30 Am for your appearance. if you fail to attend before the Hon'ble Court on the above said date and time , the case will be decided in your absence,as per law.

BY ORDER OF THE COURT

T. VISHWARUPA CHARY
ADVOCATE
101, 1st Floor, Harikrishna Residence.H .No.11-10-1 / A, Vijayapuri Colony, Road No.1, Kothapet, Hyderabad- 35

సంగారెడ్డిలో గౌరవనీయులైన III వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S. NO. 671 ఆఫ్ 2022

దిగువ వారి మధ్య:

ఆర్. నర్సింగ్ రావు ... వాది

మరియు

మహ్మద్ అబ్బాస్. ...ప్రతివాది

నోటీసు

టూ

సంబంధిత వ్యక్తులు,

మహ్మద్ అబ్బాస్, తండ్రి, **Raouf Sahrb**, వయస్సు - **48** సం॥లు వృత్తి బిజినెస్, ఇం.నెం **12-1-557/A/1** న్యూ ఇం.నెం: **12-1-630/14**, సయ్యద్ అలీగూడ, ఆసిఫ్ నగర్, హైదరాబాద్, తెలంగాణ

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా! పైన తెలిపిన **O.S. NO. 671 ఆఫ్ 2022** లో మీ హాజరుకై తేది: **8-11-2023** నాడు ఉదయం గం॥ **10:30** ని.లకు, పైన తెలిపిన III వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి సమక్షంలో వాయిదా కలదు, కావున మీరు వ్యక్తిగతంగా కాని, లేక న్యాయవాది ద్వారా హాజరై మీ అభ్యంతరాలు/ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేనిచో తదుపరి చర్యలు III వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారు చట్ట ప్రకారంగా చేపట్టదురు

//కోర్టు వారి అనుమతితో//

P. సమరసింహా రెడ్డి.
న్యాయవాది
సంగారెడ్డి
సెల్: 6303715303

సంగారెడ్డిలో గౌరవనీయులైన III వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

I.A.NO. 416 ఆఫ్ 2022
IN
O.S. NO. 671 ఆఫ్ 2022

దిగువ వారి మధ్య:

ఆర్. నర్సింగ్ రావు ...పిటిషనర్ వాది

మరియు

పాటియొల్ల నాగన్న మరియు ఇతరులు. ...ప్రతివాదులు

మరియు

మహ్మద్ అబ్బాస్ ....రెస్పాండెంట్/ప్రతివాది

నోటీసు

టూ

మహ్మద్ అబ్బాస్, తండ్రి, **Raouf Sahrb**, వయస్సు - **48** సం॥లు వృత్తి బిజినెస్, ఇం.నెం **12-1-557/A/1** న్యూ ఇం.నెం: **12-1-630/14**, సయ్యద్ అలీగూడ, ఆసిఫ్ నగర్, హైదరాబాద్, తెలంగాణ

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా! పైన తెలిపిన **I.A.NO. 416 ఆఫ్ 2022 ఇన్ O.S. NO. 671 ఆఫ్ 2022** లో మీ హాజరుకై తేది: **8-11-2023** నాడు ఉదయం గం॥ **10:30** ని.లకు, పైన తెలిపిన III వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో వారి సమక్షంలో వాయిదా కలదు, కావున మీరు వ్యక్తిగతంగా కాని, లేక న్యాయవాది ద్వారా హాజరై మీ అభ్యంతరాలు/ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేనిచో తదుపరి చర్యలు III వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారు చట్ట ప్రకారం చేపట్టదురు

//కోర్టు వారి అనుమతితో//

P. సమరసింహా రెడ్డి.
న్యాయవాది
సంగారెడ్డి
సెల్: 6303715303

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL- CUM-CHIEF JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD

MV. OP. No. 895 OF 2023

Between:-

Maruthi Madargi ... Petitioner

AND

Engineers Concrete India Pvt. Ltd. & others ... Respondents

To,

1. Engineers Concrete India Pvt. Ltd. C/o. Nannuri Venkateshwarulu, age: Major, Occupation: Owner of the Crime Vehicle R/o. Patighanpur, Patancheru, T.S. — 502001. - **R1**
2. Tarun Baitha,S/o. Amerika Baitha, age: Major, Occ : Driver of the Crime Vehicle, R/o. Village/P.O. Kathar Kalan, PS-Dhurki, Ward No.1, Balrampur, CG-497119. - **R2**

NOTICE

Please take notice that the above MVOP.No.895 of 2023 is filed against you and others for grant of compensation and the above case is posted for your appearance on 20-11-2023 at 10:30 a.m. in person or by an Advocate, failing which the case will be decided on merits in your absence.

// BY ORDER OF THE COURT //

G. GOPAL REDDY
K. RAJA RAO,
Advocates
#202, Rahmath Complex, Ameerpet, Hyderabad, T.S. Cell#9908604545; 9908380063

IN THE COURT OF THE HON'BLE I-ADDL JUNIOR CIVIL JUDGE DISTRICT JUDGE: MEDCHAL-MALAKJGIRI DIST. AT: KUSHAIGUDA

OS. No. 698 OF 2023

Between:

Vangapally Padma &Others , ... PLAINTIFFS

AND

1.The Tahsildhar, Keesara Mondal, Medchal-MALKAJGIRI dist. &others

2. All Concerned ... Defendants

TO,

All Concerned ... Defendants

NOTICE

Please take notice that, the plaintiffs have filed the above suit for declaration of legal heirs of Late. Vangapally Mohan Reddy in respect of residential plot.No.23, South part, in Sy.No.22/part admeasuring 100 Sq. Yds or 83.6 Sq. Mtrs. (out of 200 sq. Yds.) situated at Ahmedguda village and Grampanchayat, Keesara Mandal, Medchal-Malkajgiri Dist. The Hon'ble 1 st Addl. Junior Civil Judge, M.M. Dist, at Malkajgiri ordered notice against all concerned. If anyone has appeared on 20-11-2023 at 10.30 A.M. before the said court either in person or through an Advocate filing which, the case will be decided Ex-party.

SCHEDULE OF PROPERTY

ALL That suit schedule property residential Plot.No.23, south part, in Sy.No.22/part admeasuring 100 Sq. Yds or 83.6 Sq. Mtrs (out of 200 sq. Yds) situated at Ahmedguda village and Grampanchayat, Keesara Mandal, Medchal-Malkajgiri Dist. Bounded by North: Plot.No.23 North Part South: Plot.No.20 & 23, East: Plot.No.24 West: 30'wide Road.

(BY THE ORDER OF THE COURT)

MADAN GOPAL
J. THIRUPATHI REDDY
Advocates
H.NO 1-9-260, Opp. Govt. Primary School,Kushaiguda Bus stop, Hyd-62.
Cell:9866 53 8586

CAUTION NOTICE

The Genrtal public hereby informed that **Sri. Potlakayala Sathish S/o. P. Ramesh** aged about 30 years, Occ: Business, R/o. No. house No. 10-42/1, situated at Hakimpet, Devaryamjal, Thumkunta Municipality. Shamirpet Mandal, Medchal Malkajgiri District approached to my client M/s. Shrirarn Finance Ltd.. Mehadipatnam Branch, Hyderabad to obtain Loan by way of creating mortgage the below mentioned property by way of deposit of original title deed No: 221212022, dated 4.4.2022, regd., by Shameerpet in his favour with my client towards secure the loan amount. If any person/s or Financial institutions have any objection. claim or interest or Right in the below mentioned property may approach the undersigned within seven days from the date of this publication, othen.vise my client will proceed with the transaction **SCHEDULE OF THE PROPERTY All** that the house No: 10-42/1. admeasuring 133.77 sq.. yards or 111.83 sq., mtrs., in Gamakantam, with a plinth area A 100 q.. feet (A.C.C) situated A Devaryamjal. Thumkunta Municipality, Shamirpet Mandel, Medchal Malkajgiri District and bounded by: North :- Road South :- Neighbours land East :- House of P. Nageshwar Rao West :- Neighbours land

towards security for the loan availed by hint. If any person or persons loving any claim, right, title or interest in the above said property may approach do undersigned within 5 days from the doe of this publication or else our clinet will proceed with the transaction.

N.V.RAMANA MURTHY,
B ,COM LL B ,
Advocate
PHONE 9440142424
1-2-215/15/2, DOMALGUDA, HYDERABAD

IN THE COURT OF THE MACT CUM III ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD, TELANGANA

O.PNO 2776 OF 2018

Between:

P.Vimala & Anether ....Petitioner

AND

G.Raghu & Another .... Respondents

To,.

1. G.Raghu, S/o : G.Vasu Naik, Age:32 years,Occ: Skoda Car Driver, R/o: H.No. 2-4-98/1, Snehapuri Colony, Plot No.13, Read No.19, R.K Puram,Nagole, Medchal Dist, Hyderabad, N/0. Mallampally (V)Palakurthy MM), Jangaon Dist. **....R1**

Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M. V Act. for your

Please take notice that the above O.P. stands posted to 10-11-2023 appearance, you are required to appear before Hon'ble Court at 10:30 am on the above date either in person or through an advocate, failing which the matter will be decided exparte

// BY ORDER OF THE COURT//

C. SATISH KUMAR REDDY
ADVOCATE
Plot No 36/143-125/36 Shanthinagar Colony, Uppal, Hyderabad-39
Cell: 9440039530

IN THE COURT OF HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE, YADADRI BHUVANAGIRI DISTRICT, AT: ALAIR.

O.S.No. 212 of 2023

Between:

1. GANDE ANITHA RANI,W/o Late Gande srinivas,
2. GANDE ROSHINI@GANDHE ROSHINI,D/o Late Gande Srivnivas
3. GANDE DHANUSH S/o.Late Gande Srinivas,Above 1,2 and 3 all are R/o.H.No. 1-1-617/1/A, P. no.33,C.T.O Colony Kothapet, Saroornagar,K.V.Rangareddy,T.S. 500035 . ...Plaintiffs

AND

1. M.R.O, RAJAPET,YADARI BHUVANAGIRI.
2 .All concerned.

……… . Defendant

To,

All Concerned

Whereas the above named plaintiffs have filed the above suit declare them as legal heirs Of sri. Late Gande srinivas,and the suit is posted to 20-11-2023 at 10.30 am for objections/claims if no objections are received on the said date the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)

M/S. K.RAVIKANTH,
K.prashobhkumar
V.SRINIVAS
Advocates,
Hyderabad
Counsel for the plaintiffs

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM IX ADDL METROPOLITAN MEGISTRATE :: R.R. DISTRICT :: AT: KUKATPALLY

O.S. NO. 1563 OF 2022

BETWEEN :

UNION BANK OF INDIA ... PLAINTIFF

AND

THANNIRU VIJAYA BHASKER ... DEFENDANT

TO

SRI THANNIRU VIJAYA BHASKER, S/O T.PRASAD, AGED ABOUT 32 YEARS, OCC: BUSINESS, R/O 23-182-3/A, M A D H U R A N A G A R , SHAMSHABAD, RANGA REDDY, SHAMSHABAD, TELANGANA.

You are hereby informed that my client filed the above case against you for recovery of money, which stands posted on 17-11-2023 for your appearance and counter. Hence, you are hereby informed to appear before the above court in the above case, on 17-11-2023 either in person or through your advocate. In case of your failure to appear before the court the case will be heard exparte and decided EXPARTE.

// BY ORDER OF THE COURT //

R.BHAGAVANTH REDDY
ADVOCATE
COUNSEL FOR PLAINTIFF
OFF # H.NO.5-35/9 BESIDE GANESH WEIGH B NEAR KUKATPALLY COURTS, PRASHANTH NAGAR, KUKATPALLY, HYDERABAD – 500 072. PH : 9849065066.

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM CHIEF JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD

O.P. NO. 1223 of 2023

Between:

Tippanna and others …Petitioner

And

FLT LT Sanjay Kumar sherorain ….Respondents

To,

1.Anil Kumar S/o. Ganga Ram, Aged about major, Occ: Driver of crime vehicle R/o. Plot No. 89, block No. 36 /A,Autonagar, Hyderabad …Repondent No.3

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 10 -11-2023.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)

M/s. RAVIKRISHNA KUMAR,Advocate
Malakpet,Hyderabad.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM SPECIAL MOBILE J.F.C.M.AT SANGAREDDY

OS NO. 1586 OF 2022

BETWEEN:

P. Kawsalya. **….Plaintiff**

AND

Mangali @ BhanuriManemma and others. ...Defendants

NOTICE

To,

D-12 Mangali Chandrakala @ Anusuya W/o Dasharatha,Aged 58 years R/o H. No. 14-9-60/A,Chidi Bazar, JinsiChowrastha, Afzalgunz Hyd - 500012.

D-13. Mangali Amrutha @ Balamani W/o Subhash Kumar, Aged 52 years R/o H. No. 14-9-60/A,Chidi Bazar, JinsiChowrastha, Afzalgunz, Hyd - 500012.

...Defendant No. 12 and 13

Take notice that the plaintiff filed the above case OS No. 1586 of 2022 for partition and separate possession of suit schedule properties against defendants including you and the above case stands posted on 21-11-2023 at 10.30 AM for your appearance either in person you or through counsel before the HONOURABLE IIADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM SPECIAL MOBILE J.F.C.M.AT SANGAREDDY, failing which on that day the matter will be heard Ex-Party and decided accordingly as per law.

//BY COURT ORDER //

R. VENKATESHAM,
Advocate,
Sangareddy

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
సోమవారం | నవంబర్ 06 2023 | www.navatelangana.com

వేదిక ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం



నవతెలంగాణ -వనస్థలిపురం

బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సామా నగర్ లో నిర్వాకుడు సురేష్ బాబు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వేదిక ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాకుడు సురేష్ బాబు మాట్లాడుతూ మా రెస్టారెంట్లో నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు లభ్యమవుతాయని అన్నారు. మటన్, చికెన్ బిర్యానీలతోపాటు తందూరి ఐటమ్స్, చైనీస్ ఐటమ్స్ కూడా లభిస్తాయని వివరించారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు



- ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - వనస్థలిపురం

అభివృద్ధికి ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి , ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఆదివారం బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని హరిహర పురం కాలనీలో డివిజన్ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, బీఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్ద గోని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సందడి సందీప్ రెడ్డి తన సహచరులు 100 మందితో కలిసి బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధికి ఎవరైనా తలొగ్గాల్సి ందేనని అన్నారు. పార్టీలో చేరిన వారిలో సాయి కుమార్ రెడ్డి, శివారెడ్డి, టి శివ, ఆంజనేయులు, మహేందర్, తరుణ్ రెడ్డితో పాటు నాయకులు గడ్డం మల్లేష్ గౌడ్, భాస్కర్ సాగర్ ఉన్నారు.



రామ్మోహన్ గౌడ్ ను కలసిన సుధీర్ రెడ్డి

నవతెలంగాణ -వనస్థలిపురం

ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆదివారం ముద్దగోని రామ్మోహన్ గౌడ్ నివాసానికి వెళ్లి రాబోయే ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ తప్పకుండా మా మద్దతు సుధీర్ రెడ్డి కి ఉంటుంది హామీ ఇచ్చారు. గతంలో చిన్న,చిన్న పొరపాట్ల వలన మేము విడిపోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం మా మధ్య ఎలాంటి విభేదాలు లేవని తేల్చి చెప్పారు. రాబోయే ఎన్నికల్లో సుధీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకొని మా సత్తా చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రామ్మోహన్ గౌడ్ చేరిక వలన మా బలం ఎంతో రెట్టింపు అయిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పలు విభాగాల కమిటీ సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.



మంత్రి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి రంగనాయకుల కాలనీకి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఆదివారం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నిమ్మల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి, కార్పొరేటర్ బద్రమోని రోహిణి రమేష్, కాంటెస్టెంట్ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు కృష్ణన్, రాము, మోహన్ నాయక్, బాబు బాయ్, రవి నాయక్, రమేష్ నాయక్, నాగరాజు,సతీష్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలతో ప్రజల వద్దకు వెళ్తున్నాం



నవతెలంగాణ - చైతన్యపురి

ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజల వద్దకు వెళ్తున్నామని రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు గట్ల రవీంద్ర అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మా రెడ్డికి మద్దతుగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో విజయపురి కాలనీ, ఎస్ బీఐ కాలనీ కల్కి నగర్ కాలనీలల్లో గడప గడపకూ కాంగ్రెస్ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవీ రావు, పీ. ఆనంద్, గోపాల్ రావు, శివ, మహిళా జనరల్ సెక్రెటరీ సుశీల శ్రీకాంత్ రెడ్డి, సందీప్ నాగేశ్వర రావు, మణికంఠ, సాయి, రామ్, నాని, నితిన్ పాల్గొన్నారు.

మధు యాష్కీ గౌడ్‌ను గెలిపించండి



నవతెలంగాణ - వనస్థలిపురం

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ ను గెలిపించాలని బీఎన్ రెడ్డి డివిజన్ అధ్యక్షుడు మకుటం సదాశివుడు కోరారు. బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్ కాలనీలో ఆదివారం ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. ఈ ప్రచారంలో ఎల్బీనగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోడ రాజశేఖర్, గణేష్ రెడ్డి, శివ, కొంగరి నవీన్ కుమార్, పి .శ్రీనివాస్, కొత్త నారాయణ గౌడ్, కొత్త శ్రీధర్ గౌడ్, రవితేజ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత రక్తదాన శిబిరం ప్రారంభం

నవతెలంగాణ - సంతోష్ నగర్

యాకుత్ పురా నియోజకవర్గం రియసత్ నగర్ డివిజన్ పరిధిలో ఈదీ బజార్ మొయిన్ బాగ్ ఎ.ఎస్ సలాం స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ వద్ద మజీద్ ఈ సఫర్య డైరెక్టర్ సయ్యద్ యూసుఫ్, అంతర్జాతీయ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ ఆర్గనైజేషన్ నేషనల్ మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అరిఫ్ ఖాన్, డాక్టర్ సయ్యద్ సలీం ఉద్దీన్ ఆదివారం వైద్యాధికారులతో కలిసి ఉచిత రక్త శిబిరాన్ని ప్రారంభించారు. ఉదయం నుంచే పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, డివిజన్ అధికారులు, సభ్యులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లిలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ - మీర్ పేట్

అక్కడ, ఇక్కడ, ఎక్కడ అని తేడా లేకుండా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో మునిగి తేలుతున్నారు. ఆదివారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందిహిల్స్ లో బీఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కె. శిశుపాల్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు హము నాయక్, సత్యనారాయణ కలిసి బంధువుల పెళ్లికి వెళ్లారు. కారు గుర్తుకు ఓటు వేసి, సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని పెళ్లి కొడుకు, పెళ్లి కూతురును వేడుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గం మరింత అభివృద్ధి జరగాలంటే సబితమ్మను గెలిపించాలని కోరారు.

'సామానగర్ కాలనీ' అధ్యక్షుడిగా బలవంత్ రెడ్డి



నవతెలంగాణ - వనస్థలిపురం

సామానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సామ బలవంత్ రెడ్డి ఎన్నిక య్యారు. కాలనీలో ఎన్నికల అది . కారి సమక్షంలో ఆదివారం అధ్యక్ష, కార్యదర్శి ఎన్నికలు నిర్వహించారు. కాలనీ మొత్తంలో 177 ఓట్లు గాను 105 ఓట్లతో సామ బలవంత్ రెడ్డి అధ్య క్షుడిగా, కార్యదర్శిగా సుధాకర్ గుప్తా గెలుపొం దారు. కోశాధికారిగా గంధం ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షు డిగా వేణు మనోహర్ రెడ్డిల ను ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా అధ్యక్షుడు బలవంత్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్యలున్నా పరిష్కరి ంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో సామానగర్ కాలనీని అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు.

'తెలంగాణ అస్తిత్వ మూలాలే రాత్రి సింఫని'



నవతెలంగాణ - జగద్గిరిగుట్ట

తెలంగాణ అస్తిత్వ సాహిత్యంలో చిక్కటి కవిత్వాన్ని రాసిన బలమైన కవి బాణాల శ్రీనివాసరావు అని తెలంగాణ సాహిత్య అకాడెమీ అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్ అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బాణాల శ్రీనివాసరావు కవితా సంపుటి 'రాత్రి సింఫని' ని గౌరీశంకర్ ఆవిష్కరించారు. ప్రముఖ కవి, రచయిత సుంకిరెడ్డి నారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఆవిష్కరణ సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరీశంకర్ మాట్లాడుతూ తన ఊరి మూలాల నుంచి విశ్వ సాహిత్య మూలాలు వరకు అధ్యాయనం చేసిన నిత్యం సాహిత్య జీవి బాణాల శ్రీనివాసరావు అని అన్నారు. ఈ సభలో ప్రముఖ విమర్శకులు జి.లక్ష్మీనర్సయ్య , సిద్ధార్థ ' రాత్రి సంఫని' ని పరిచయం చేశారు. ప్రముఖ కవులు గుడిపాటి, ఏనుగు నరసింహారెడ్డి, సంగిశెట్టి శ్రీనివాస్, ఎస్.రఘు తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం

బీఎస్పీ పార్టీని గెలిపించాలి

మహేశ్వరం బీఎస్పీ అభ్యర్థి కొత్త మనోహర్ రెడ్డి



నవతెలంగాణ - మీర్ పేట్

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఏనుగు గుర్తుకు ఓటు వేసి, బీఎస్పీ పార్టీని గెలిపించాలని మహేశ్వరం నియోజకవర్గం బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త మనోహర్ రెడ్డి అన్నారు. జిల్లెలగూడలోని తన నివాసంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సబ్బండ వర్గాల పార్టీ, దళిత బహుజనుల కోసం కాకుండా అన్ని కులాలు, మతాలను ఆదరించే పార్టీ బీఎస్పీ పార్టీ అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకు లు..మంత్రి సబితా ఇంద్రా రెడ్డి అండతో భూముల కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నాన్ లోకల్ అభ్యర్థులకు మహేశ్వరంలో కనీసం డిపాజిట్ కూడా రావని స్పష్టం చేశారు. ప్రతిఒక్కరూ ఏనుగు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో గిరి మహారాజ్, రంగారెడ్డి జిల్లా ప్రెసి డెంట్ లింగం స్వెరో, రంగా రెడ్డి జిల్లా ఇంచార్జి మహేష్ చారి, మహేశ్వరం ప్రెసిడెంట్ శ్రీనివాస్, మహేశ్వరం ఇంచార్జి వి రాజు, పివై గిరి మహారాజ్, మహేశ్వరం మహిళా కన్వీనర్ ఇందుమతి, స్వప్న యాదవ్, ఎన్ నర్సింహా, బీవీఎఫ్ కన్వీనర్ సీ ఏచ్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పథకాలు చేరని ఇల్లు లేదు

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

నవతెలంగాణ - తుర్కయంజాల్

బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు చేరని ఇల్లు లేదని ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆదివారం 9వ వార్డు అధ్యక్షుడు ధనుంజయ గౌడ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని, అభివృద్ధి ని చూసి మరొక్క సారి తనను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, మాజీ సర్పంచ్ లు కందాడ లక్ష్మారెడ్డి, మేతరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు కొండూరు వెంకటేష్, జొన్నాడ సుదర్శన్ రెడ్డి, సంగెం నర్సింహ, అల్ దాస్ యాదగిరి, కామేటి రమేష్, సిలోజు రాజుచారి, శ్యామల సురేష్, పెద్దింటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

'మంచిరెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరు'

నవతెలంగాణ-తుర్కయంజాల్

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరని రంగారెడ్డి జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యలు అన్నారు. ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 21వ వార్డులో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ఉందంటే కిషన్ రెడ్డి పుణ్యమే అని కొనియాడారు. అందుకే కారు గుర్తుకు ఓటేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మాజీ సర్పంచ్ చెవుల దశరథ, బీఆర్ఎస్ నాయకులు కొత్తకుర్మ కార్తీక్, విజయానంద్ రెడ్డి, గుండ ధనరాజ్,కొంతం యాదిరెడ్డి, టీ ఎన్ దాస్ గౌడ్, వస్పరి బాబయ్య, మేతరి అశోక్, ఆర్ల కృష్ణ, మేతరి శంకర్, సుధాకర్, కొమ్మని దయానంద్, కొత్తకుర్మ శ్రీశైలం, బొడ్డు శ్రీనివాస్, పవన్, రవీందర్, చందు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల స్పందన అభినందనీయం



నవతెలంగాణ - హయత్ నగర్

నార్కట్ పల్లి పూర్వ విద్యార్థుల స్పందన అభినందనీయమని స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మమ్మిల్ల సత్తి రెడ్డి అన్నారు. స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మన్సూరాబాద్ లో పూర్వ విద్యార్థులతో కలిసి ఆదివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొసైటీ ద్వారా చేసే సేవలు విద్యార్థులకు ఏవిధంగా సహాయ పడుతుంది, విద్యార్థులందరీ సహాయ, సహకారాలతో ఆపదలో ఉన్న తోటి విద్యార్థులకు సాయం చేస్తున్న తదితర అంశాలపై చర్చించారు. అనంతరం అధ్యక్షుడు మామిళ్ళ సత్తి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయుడు, పూర్వ విద్యార్థులందరు కలిసి.. అందరి క్షేమం కోరుతూ సంఘాన్ని ఏర్పాటు చేసిన ఘనత నార్కట్ పల్లి పూర్వ విద్యార్థులకే దక్కిందన్నారు. స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేసే సేవలను చూసి ఇతర పాఠశాలల విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. సభ్యత్వ నమోదుకు సభ్యులు స్వచ్ఛందంగా సహకరించడం అభినందనీయమని కొనియాడారు. త్వరలోనే మరో సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన కమిటీలను నియమిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాపోలు లింగస్వామి, శ్రావణ్ కుమార్, నవీన్ కుమార్, రాజేందర్, జంగయ్య, మహేష్, సతీష్, పరశురాం, దుర్గయ్య, సంజీవ, జలంధర్, ఉదయ్, తదితర పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో వార్ వన్ సైడ్ : ఎమ్మెల్యే వివేకానంద్

నవతెలంగాణ - జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో వార్ వన్ సైడే నని యువత చూపు బీఆర్ఎస్ వైపే నని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఆదివారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వెంకట్ రాంరెడ్డి నగర్ కు చెందిన ఇర్ఫాన్ ఖాన్, అర్షద్, మస్తాన్, సోను వారి మిత్ర బృందం సుమారు 150 మంది బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాపా సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్, చోటు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలు

రాజకీయ రంగంలో రాణించాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం



నవతెలంగాణ- వనస్థలిపురం

విద్య, వ్యాపార, వాణిజ్య రంగాల్లో ఎంతో గుర్తింపు పొందిన పద్మశాలీలు రాజకీయ రంగంలో కూడా రాణించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అన్నారు. ఆదివారం ఎల్బీనగర్ సర్కిల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పున్నా గణేశ్ నేత ఆధ్వర్యంలో ఆటో నగర్ లోని హరణి వనస్థలిలో పద్మశాలి దసరా మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ మన జాతిలో అద్భుతమైన మేధస్సుతో పాటు అన్ని శాస్త్రాల్లో ఎంతో మంది ప్రపంచవ్యాప్తంగా గొప్ప స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు. స్వాతంత్ర ఉద్యమం నుండి తెలంగాణ ఉద్యమం వరకు మన జాతి పాత్ర మహోన్నతమైనదని అన్నారు. సకల శాస్త్రాన్ని అభ్యసిస్తున్నాం, అన్ని వ్యాపారాల్లో ప్రపంచవ్యాప్తంగా విస్తరించి, మన ఉనికిని చాటుతున్నామని చెప్పారు.కానీ జాతి ఎదుగుదలకు ఎంతో ముఖ్యమైన రాజకీయ అధికారానికి చాలా దూరంలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కారణాలు ఏమైనాప్పటికీ రాష్ట్ర రాజకీయాల్లో కూడా మన పాత్ర ఎంతో అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా పేదరికంలో ఉన్న పద్మశాలీ కుటుంబాలకు ఆదుకునేందుకు అందరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మేళా చైర్మన్ రవితేజ, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కండగట్ల స్వామి, గడ్డం లక్ష్మీనారాయణ తులసీదాస్ ,సీత ఆంజనేయులు, రాపోలు సుధాకర్, బొమ్మ రఘురాం నేత, వేముల రాము నేత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం యువత పక్షపాతి



- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - మీర్‌పేట్

తెలంగాణ ప్రభుత్వం యువత పక్షపాతి అని, యువజన సంక్షేమానికి పెద్దపీట వేసిన పెద్దన్న కేసీఆర్ అని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడలో ఆదివారం యువ గర్జన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి, యువజనులను అక్కున చేర్చుకొని చట్టసభలకు పంపిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. దేశంలో ఏ పార్టీకి లేనంత యువ సైనికుల శక్తి బీఆర్ఎస్ కు ఉందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల జాతరతో ఇప్పటికే 1లక్ష 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. మరో 70 వేల భర్తీ ప్రక్రియ వివిధ దశల్లో ఉందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అన్న బీజేపీ ప్రభుత్వం.. 9 ఏళ్లలో 18 కోట్లు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు ఇచ్చింది సున్నా అని ఎద్దేవా చేశారు. బీజేపీ ప్రభుత్వం దేశంలో ఒక్క ఉద్యోగం ఇవ్వకపోగా, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తూ లక్షలాది మంది ఉద్యోగులను రోడ్డు పాలు చేస్తుందని ఆరోపించారు. నేడు దేశంలో 45 ఏళ్లలో లేనంత నిరుద్యోగం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో 16 లక్షల ఖాళీలు ఉన్నా భర్తీ చేయడం లేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ,కాజిపేట కోచ్ ఫ్యాక్టరీ లను రాకుండా చేశారని చెప్పారు. దేశమంతా విద్యా సంస్థలు కొత్తగా అనేకం పెట్టిన.. తెలంగాణ కు ఒక్కటీ ఇవ్వకున్నా జిల్లాకో మెడికల్ కాలేజ్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని కొనియాడారు. నేడు తెలంగాణ లో జరుగుతున్న అభివృద్ధి ఫలాలు రానున్న కాలంలో యువతకే దక్కుతాయని, యువత బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తున్నామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, స్థానిక నాయకులు కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

అందరీ ఆశీర్వాదాలు కావాలి : మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - ఎల్బీనగర్

రాబోయే ఎన్నికల్లో అందరీ ఆశీర్వాదాలు కావాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కోరారు. కొత్తపేటలోని దయాకర్ రెడ్డి కాంప్లెక్స్ లో ఉన్న మిత్ర ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన సమావేశంలో కాలనీల అసోసియేషన్ నాయకులు సబితమ్మకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాలనీల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సబితా ఇంద్రారెడ్డిని గెలిపించుకుంటాం అన్నారు. అనంతరం మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కాలనీల సంక్షేమానికి కృషి చేశానని,అందరీ ఆశీర్వాదాలు కావాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన



వెంటనే రూ.400 కే గ్యాస్ అందిస్తారని అన్నారు. రూ.2 వేలు ఉన్న ఆసరా పెన్షన్లు రూ.5 వేలు, రూ.4 వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ రూ.6వేల వరకు పెంచబోతున్నట్లు తెలిపారు. మహిళలకు ప్రతి నెల సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా రూ.3 వేలు అందిస్తామని,రైతు బీమా లాగా రూ.93 లక్షలు తెల్ల రేషన్ కార్డు దారులకు బీమా సౌకర్యం కలిస్తామన్నారు.పక్కా రాష్ట్రాల్లో విద్యుత్ కోతలు,తాగునీటి సమస్యలున్నా తెలంగాణలో వేసవినికూడా వర్షాకాలంగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు.

నవతెలంగాణ- బడంగ్ పేట్



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభివృద్ధిని చూసి పట్టం కట్టాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని షరీఫ్ నగర్ లో వివిధ కాలనీల అసోషియేషన్ అధ్యక్షులు, మైనార్టీల నాయకులు బీఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమానికి యువ నాయకులు పి. కార్తీక్ రెడ్డితో కలిసి మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. కేసిఆర్ కుల,మతాలకు అతీతంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని కొనియాడారు. అనంతరం కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు తెలిపి, కారు గుర్తుకు ఓటేసి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి,స్థానిక కార్పొరేటర్ బద్రమోని రోహిణి రమేష్, మాజీ సర్పంచ్ బొర్రా జగన్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు ఖలీల్,మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్,డా.మహమ్మద్ రఫీ,మహేశ్వరం నియోజకవర్గం ఉపాధ్యక్షులు నిమ్మల నరేందర్ గౌడ్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మీర్ పేట్



కాలనీల సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీల్లో కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గానికి బీఆర్ఎస్ కు ఆదరణ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ - చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో కందుకూరు మండలం నేదునూర్,మన్నెగూడ,మహేశ్వరం మండలం కేసీ తండా,మన్సన్ పల్లి గ్రామాలు, సరూర్ నగర్ డివిజన్లకు చెందిన బీజేపీ,కాంగ్రెస్ పార్టీలకు చెందిన బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, షాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెంటూరి రవీందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, కందుకూరు, మహేశ్వర మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విశ్వరూప

మహా సభ కరపత్రాలు విడుదల

నవతెలంగాణ -ఎల్బీనగర్

ఎల్బీనగర్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల దగ్గర మాదిగల విశ్వరూప మహాసభ బత్తిన సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాల పాటు తెలుగు నేలపై మానవీయ కోణంలో ప్రజల పక్షాన ఉద్యమం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్ మహా జననేత మందకృష్ణ మాదిగ నాయకత్వానికి మాత్రమే ఉన్నదని గుర్తు చేశారు. ఈ నెల 11న పెరేడ్ గ్రౌండ్ లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభ కు మాదిగ ,మాదిగల ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాష్ట్ర కళా మండలి అధ్యక్షులు మల్లె పాక అనిల్ కుమార్ మాదిగ, ప్రకాష్ మాదిగ, శేఖర్ మాదిగ, రవి మాదిగ, నాగరాజు మాదిగ, యాదయ్య మాదిగ, గిరి మాదిగ, మహర్షి మాదిగ, మౌలాలి మాదిగ, ప్రవీణ్ మాదిగ, రంగయ్య మాదిగ, లోకయ్య మాదిగ, ప్రకాష్ మాదిగ, ఏ బు మాదిగ, ఐసం మాదిగ,శాస్త్రి మాదిగ,అయ్యా స్వామి మాదిగ, ఏబు లింగం, నాగరాజు, మహర్షి, యాదయ్య పెద్దగిరి, చిన్నగిరి, కిషోర్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరంలో కాంగ్రెస్‌ను గెలిపించాలి



నవతెలంగాణ - ఎల్బీనగర్

మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి కోరారు. మహేశ్వరం నియోజకవర్గంలోని రామకృష్ణ పురం డివిజన్, సరూర్ నగర్ డివిజన్ లో వేలాది మందితో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహేశ్వ రం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి (కె ఎల్ఆర్) విజయం కోసం గడప గడపకూ తిరుగుతూ కరపత్రాలు పంచారు. ఈ సందంర్భంగా దేప భాస్కర్ రెడ్డి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీలను ప్రజలకు తెలియజేయాలని కార్య కర్తలకు సూచించారు. కాంగ్రెస్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర ˆమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు చల్ల నరసింహారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివప్రసాద్, రాష్ట్ర యువజన నాయకులు నల్లంకి ధనరాజుగౌడ్, గట్ల రవీంద్ర, బొక్క భూపాల్ రెడ్డి, ఆనంద్, ఏవి రావు, పగడాల శ్రీశైలం మణిక ంఠ, మహమ్మద్, కృష్ణ, నగేష్, ఇమ్రాన్, సంతోష్ పాల్గొన్నారు.



నవతెలంగాణ -మీర్ పేట్

హస్తం గుర్తుకు ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి(కెఎల్ఆర్) ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఉదయం జిల్లెలగూడలోని చందన చెరువు కట్టపై వాకింగ్ చేస్తూ డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి తో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నియంతన పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను పకడ్బందీగా అమలు చేసి తీరుతామని చెప్పారు. ఈ ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారస్తులు జాగ్రత్తలు పాటించాలి

- సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ బిరుదు రాజు రోహిత్ రాజు

నవతెలంగాణ- సంతోష్ నగర్

దీపావళి పండుగను పురస్కరించుకొని యాకుత్ పురా, మలక్ పేట్ నియోజకవర్గం హైదరాబాద్ సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసే ప్రతి టపాకాయ విక్రయ కేంద్రాల వ్యాపారస్తులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ బిరుదురాజు రోహిత్ రాజు, ఏసీబీలు, ఏసీపీలు మహమ్మద్ గౌస్, శ్యాంసుందర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. టపాకాయల దుకాణదారులు విశాలమైన ఖాళీ స్థలాలలో కాకుండా.. ఇరుకైన ప్రాంతాల్లో, గృహ సముదాయాల మధ్య దాకాణాలను ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమని



హెచ్చరించారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
సోమవారం | నవంబర్ 06 2023 | www.navatelangana.com

మల్కాజిగిరిలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం



నందికంటి శ్రీధర్

నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరిలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసేందుకు ప్రజలు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని ఎంబీసీ చైర్మెన్ నందికంటి శ్రీధర్ అన్నారు. ఆదివారం BRS పార్టీ మల్కాజిగిరి అసెంబ్లీ అభ్యర్థి మర్రి ఆనంద్ బాగ్ చౌరస్తా నుండి హనుమాన్ పేట వరుకు మాజీ కార్పొరేటర్ వెంకట రమణ (రాఘవన్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన పాదయాత్రలో MBC కార్పోరేషన్ చైర్మెన్ నంది కంటి శ్రీధర్‌తో కలసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌చార్జి జితేందర్ రెడ్డి ,రాము యాదవ్, వీరేశం, జస్వీర్ సింగ్, మురళీధర్, దౌళికర్ రవీందర్ శ్రీనివాస్ రెడ్డి తదితులు పాల్గొన్నారు.

బీజేవైఎం విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం..



మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఈ ఎన్నికల్లో బీజేవైఎం సత్తా చాటి, కుత్బుల్లాపూర్‌లో కమలం జెండా ఎగరేసేందుకు ప్రతి బీజేవైఎం కార్యకర్త కృషి చేయాలని కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గాజులరామారంలోని బీజేపీ అసెంబ్లీ కార్యాలయంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ సాయిరాం రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ, బీజేవైఎం విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డితో కలిసి కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్‌లో బీజేపీ జెండా ఎగిరేసేందుకు, కూన శ్రీశైలం గౌడ్‌ని మరోసారి అసెంబ్లీకి పంపేందుకు తమ వంతు కృషి చేస్తామని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థికి, బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని బీజేవైఎం కార్యకర్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు బావిగడ్డ రవి, ఒక్కంటి దయాకర్, వారాల మహేష్, ఆకుల విజయ్ సాయి, అఖిల్, వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ : జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని ఎం.ఎన్. రెడ్డి నగర్ – 1 కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మునీశ్వర్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు ఆదివారం కుత్బుల్లాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్‌ని తన నివాసం వద్ద కలిశారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బీజేపీకే తమ మద్దతు ఉంటుందని, కాలనీ సంక్షేమ సంఘం తరఫున ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం కాలనీలోని పలువురు నాయకులు శ్రీశైలం గౌడ్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరగా, వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. కాలనీ సంక్షేమ సంఘాలతోనే, కాలనీల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నటరాజ్ గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మునీశ్వర్, సంక్షేమ సంఘం సభ్యులు ప్రతాపరెడ్డి, రాంరెడ్డి, బాల్ రెడ్డి, వెంకటేష్, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం 129 డివిజన్ పరిధి, సంజయ్ గాంధీ నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, విశ్వశాంతి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాలుగంటి హన్మంతు సుమారు 600 మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి, బీజేపీ సీనియర్ నాయకురాలు సంగీతా పాత్ర ఆధ్వర్యంలో లలిత సుమారు 100 మంది కార్యకర్తలతో కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ , బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి ఆయన కమలం కండువా కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. కుత్బుల్లాపూర్ అభివృద్ధి కూన శ్రీశైలం గౌడ్‌తోనే సాధ్యమని భావించి భారతీయ జనతా పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బక్క శంకర్ రెడ్డి, బావిగడ రవి, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పత్తి రఘుపతి, నాయకులు రాజేష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ గెలుపుకు దోహదపడుతుంది



మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-మల్కాజిగిరి

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలే టీఆర్ఎస్ పార్టీ గెలుపుకు దోహదపడతాయని మల్కాజిగిరి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్, సంతోష్ నగర్ తదితర ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మర్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో పత్రాలను పంపిణీ చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి టీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల రాము యాదవ్, స్థానిక నాయకులు కిట్టు, రాజు ముదిరాజ్, లక్ష్మి, రాము, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం



కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, ఇది గుర్తించి మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని నేరేడ్‌మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి కోరారు. ఆమె, నేరేడ్‌మెట్ డివిజన్‌లోని యాప్రాల్ సాయి కృపా కాలనీ, బాపూజీ నగర్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రిరాజశేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేసి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ... ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని తెలిపారు. కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను తెలంగాణ ప్రభుత్వం రాగానే అమలు చేస్తారన్నారు. తెలంగాణ అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమన్నారు. బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని, మూడో సారి కేసీఆర్ సీఎం కాబోతున్నారని తెలిపారు. మల్కాజిగిరిలో బీఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి 'కారు' గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ వార్డు కౌసల్య కాలనీ, ప్రైమ్ మీడోస్ విల్లాస అపార్ట్‌మెంట్ కార్పోరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో 30వ తేదీన జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో ప్రచారంలో భాగంగా ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకి ఓటు వేసి కేపీ వివేకానంద్‌ని గెలిపించాలని ఇంటి, ఇంటికి వెళ్లి ప్రచారన్ని చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి యూత్ అధ్యక్షులు బద్రి, పార్టీ కార్యకర్తలు. పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

గుడ్ మార్నింగ్ కుత్బుల్లాపూర్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

'గుడ్ మార్నింగ్ కుత్బుల్లాపూర్' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నది. సమస్యల పరిష్కారానికి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోలన్ హన్మంత్ రెడ్డి నడుం బిగించారు. 'గుడ్ మార్నింగ్ కుత్బుల్లాపూర్' కార్యక్రమంలో భాగంగా కోలన్ హన్మంత్ రెడ్డి ఆదివారం సూరారం 129 డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ ఫుడ్స్ వాసులు, హన్మంత్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, జంగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తప్పకుండా సోనియా గాంధీ ఇచ్చిన ఆరు హామీలను అందిస్తామని తెలిపారు. కర్ణాటకలో ఐదు గ్యారెంటీలను ప్రకటించిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలు చేస్తుందన్నారు. తెలంగాణలో కూడా అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను అమలు చేస్తామన్నారు. అయ్యప్ప సొసైటీ ఫుడ్ వాసులు కోలన్ హన్మంత్ రెడ్డి గెలుపుకు శాయశక్తులా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.

శ్రీ కే.ఎం పాండు 5వ వర్ధంతి నివాళులర్పించిన నేతలు..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ రాజకీయ పితామహులు, మాజీ మున్సిపల్ చైర్మెన్ స్వర్గీయ శ్రీ కే.ఎం పాండు 5వ వర్ధంతి సందర్భంగా చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఆదివారం మాజీ కార్పొరేటర్ కె. యం. గౌరిష్ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి ఎన్నో సేవలు అందించిన కే.ఎం పాండు లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిదని, నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పాటు పడ్డ మహనీయులు పాండు అని అన్నారు. వారి ఆశయాలు మన అందరికీ ఆచరణీయం అని, వారు నిర్దేశించిన మార్గాన్ని అనుసరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ టి.లక్ష్మారెడ్డి, కృష్ణమూర్తి, బలరాం రెడ్డి, సత్తిరెడ్డి, సురేందర్ రెడ్డి, ఆంజనేయులు, కే.రవీందర్ ముదిరాజ్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

14

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

సోమవారం | నవంబర్ 06, 2023 | www.navatelangana.com

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..



మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు అన్నారు. కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావుని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలని బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కె.పి.హెచ్.బి కాలనీలోఆయన ఇంటింటికి తిరిగి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తొమ్మిది ఏండ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు తెలిపారు. కూకట్ పల్లిలో గులాబీ జెండా మాత్రమే ఎగురాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్ కుమార్, పాతూరి గోపి, లక్ష్మి రాజ్యం, తిరుపతిరావు, నర్సింహా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయటం ఖాయం



ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఈ నెల 30 న జరగబోయే ఎన్నికల తర్వాత మల్కాజిగిరి గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగర వేయడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మచ్చ బొల్లారం డివిజన్ పరిధి లోని ప్రెసిడెన్సి ఏ వెన్యూ, అల్వాల్ హిల్స్, హెచ్ఎంటి కాలనీ, మచ్చ బొల్లారం లలో పర్యటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాను చేసిన అభివృద్ధి పనులే మల్కాజిగిరిలో కాంగ్రెస్‌ను గెలిపిస్తాయన్నారు. మళ్లీ తాను గెలిచి మల్కాజిగిరి లో కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తానని ధీమా వ్యక్తం చేశారు. మీ అందరి ఆశీస్సులతో మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధిష్టానానికి బహుమతిగా అందజేస్తానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో విజయం తథ్యమని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన శుష్క వాగ్దానాలు, మోసాలను ప్రజలు గ్రహించారన్నారు. ఈ సారి తప్పకుండా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తుందని ధీమా వెలిబుచ్చారు. ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకి ఓటు వేసి తనను అత్యంత మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్, నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, బలవంత రెడ్డి, చిట్టి బాబు, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీల పై మొదటి సంతకం



కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆదివారం సాయంత్రం కూకట్ పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ డివిజన్‌లో మారుతీ నగర్, పటేల్ నగర్, యాదవ బస్తీ ఎస్సి, ఎస్టీ బస్తీలలో, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ ప్రచారంలో భాగంగా డివిజన్ సమస్యలపై ఇంటింటికి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు అనేక సమస్యలను పై తమ దృష్టికి తేవడం జరిగిందన్నారు. మందులు ఉండవు, డాక్టర్ ఉండరు పేరుకు మాత్రం బోర్డు ఉంటుందని అన్నారు. అలాగే ఇలా ఎన్నో సందర్భాలలో ఎన్నో పథకాలను సృష్టించి, అవకాశాలను తీసుకొని గద్దనెక్కి పథకాలను మరిచిపోయి, ప్రజలను పట్టించుకోని ప్రభుత్వం బీఆర్ఎస్ అని తెలిపారు. కాంగ్రెస్ జెండా పేదలకు అండా అంటు ఇప్పుడు ప్రజలకి అర్థమైందని, కావున ఈ పదేండ్ల పాలనలో చేసిన అభివృద్ధి పై బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మోస పూరితమైన పాలన పై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ సత్యం శ్రీరంగం, గోపిశెట్టి రాఘవేందర్, డివిజన్ అధ్యక్షులు సతీష్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ యాదవ్, మహిళా అధ్యక్షరాలు జోజమ్మ, యూత్ అధ్యక్షులు సచిన్ , మొజద్ జుబెర్, నర్సింహా యాదవ్ కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో గులాబీ జెండా ఎగురవేస్తా..



కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరేకపూడి గాంధీని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి 124 డివిజన్ నుండి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాదయాత్ర చేస్తూ, ఇంటింటికి వెళ్లి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని కేటీఆర్ కాలనీ, జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ కాలనీలలో ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని అన్నారు. ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న, ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష అని తెలియచేసారు. పాదయాత్ర చేస్తూ ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆప్యాయంగా స్వాగతం పలుకుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన ఎన్నో సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పనులను ప్రజలు మరిచిపోలేదని, ఎవరింటికి వెళ్లిన ఆసరా పెన్షన్, కల్యాణ లక్ష్మీ వంటి వాటి గురించే మాట్లాడుతున్నారని అన్నారు. అందరం బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం సమిష్టిగా పనిచేసి గాంధీ కి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ పార్టీ శ్రేణులు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు పెద్ద

బీఆర్ఎస్‌లో చేరిన జీకే హన్మంతరావు



నవతెలంగాణ-మల్కాజిగిరి

రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ భారతీయ జనతా పార్టీ నాయకుడు మాజీ కార్పొరేటర్ జీకే హన్మంతరావు ఆదివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమలు పురపాలక శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీజేపీ నుండి బీఆర్ఎస్ పార్టీలో హనుమంతరావు, మాజీ కార్పొరేటర్ శ్రీదేవి, మధుసూధన్ రెడ్డి చేరారు. వారిని సాదరంగా పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. కేటీఆర్ మల్కాజిగిరిలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తానని Gk హనుమంతరావు స్పష్టం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇపుడున్న పరిస్థితిలో రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి మధుసూధన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంబీసీ చైర్మెన్ నందికంటి శ్రీధర్, బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షులు ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని ఆయన వ్యవసాయ క్షేత్రంలో కూకట్‌పల్లి బీఆర్ఎస్ నాయకులు గొట్టిముక్కుల వెంగళ్ రావు, గొట్టిముక్కల విశ్వాతేజ రావు కలిశారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి



బీఆర్ఎస్‌ను గెలిపించండి : బద్దం పరశురాం రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం మరో మారు బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఆ పార్టీ మల్కాజిగిరి నియోజక వర్గం ఇన్‌చార్జ్ బద్దం పరశురాం రెడ్డి కోరారు. ఆదివారం ఆయన 137 వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్, శ్రీ సాయి నగర్, వినోబా నగర్ లో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటిం టికి వెళ్లి మేనిఫెస్టో లో పెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం తాగు నీరుకు ఇబ్బంది లేకుండా చేసిందన్నారు. 24 గంటలు కరెంటు ఇచ్చి పాడిపంటలకు సాగునీరు కు ఇబ్బంది లేకుండా చేశామన్నారు.మల్కాజ్గిరి అసెంబ్లీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సురేష్, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గుప్తా, మాజీ వార్డ్ మెంబర్ ఫరీద్, మాజీ వార్డ్ మెంబర్ గుత్తి రాంచందర్, ఉద్యమ కారుడు శేఖర్ గౌడ్, ఎం ఆర్ శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, గోపాల్ , ఉమేష్ కుమార్ , పేపర్ శీను, శ్రీదేవి, అరుంధతి, సత్యలక్ష్మి, అరుణ, పద్మమ్మ, అజయ్, అంజన్న, అబ్బన్న, నరసింహ, వెంకటేష్, బాపు, సురేష్ చారి, మల్లేష్ చారి, రంజిత్, సుధాకర్ చారి, సత్యనా రాయణ, నూరిజా పద్మ, కరీం తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ వివేకానంద్ విజయం ఖాయమని మేడ్చల్ జిల్లా డి.ఎఫ్.సి.ఎస్ చైర్మెన్ మన్నె రాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఆదివారం 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని అపురూప కాలనీలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కె.పి.వివేకానంద్ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటికి వెళ్లి ఓటు అభ్యర్థించారు. డివిజన్ అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు తమ ఓటు వేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా డి.ఎఫ్.సి.ఎస్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ రంగారావు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, సీనియర్ నాయకులు వాసు, బీఆర్ఎస్ కార్యకర్తలు , స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్





గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ పెద్దల నుంచి సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పార్టీ డాక్టర్ కోటా నీలిమ బీ-ఫామ్ అందుకున్నారు. అనంతరం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సనత్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.
–నవతెలంగాణ–బేగంపేట

15

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మేడ్చల్-ఉప్పల్

సోమవారం | నవంబర్ 06, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ గెలుపు ఖాయం : డాక్టర్ కోట నీలిమ

- బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



నవతెలంగాణ-బేగంపేట

సనత్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ అన్నారు. బీఫామ్ తీసుకున్న అనంతరం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు సలీంఖాన్ తోపాటుగా పలువురు నాయకులు కాంగ్రెస్ తీర్థం తీసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ... రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు ప్రకటించారు. సనత్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలిపించి రేవంత్‌రెడ్డికి బహుమతిగా అందిస్తామని తెలిపారు. ఇప్పటికే వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. అవినీతిపరమైన కేసీఆర్ ప్రభుత్వం ప్రజలు గట్టిగా బుద్ధి చెప్తారని తెలిపారు.

మాతోనే సికింద్రాబాద్ అభివృద్ధి సాధ్యం : పద్మారావు



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చిలకలగుడా కు చెందిన హర్దీకర్ సత్యనారాయణ ఆదివారం డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మా రావు గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు పద్మారావు గౌడ్ చిలకల గూడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ ఖండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ లో తమ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని తెలిపారు.

వివిధ పార్టీల నుంచి సైతం బీఆర్ఎస్ లోకి చేరేందుకు నేతలు మొగ్గుచూపడం ఆనందాన్ని కలిగిస్తోందని అన్నారు. సత్యనారాయణ మాట్లాడుతూ నిరం తరం ప్రజల్లో నిలుస్తు వారి సాధకబాధకాలు పట్టించుకొనే పద్మారావు గౌడ్ నాయకత్వాన్ని బలపరుస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను సమర్ధ వంతంగా అమలు చేస్తోందని తెలిపారు. అదే విధంగా మైనారిటీ నాయకులు, చోటే మసీద్ కమిటీ నేత కరీం, డైమండ్ శ్రీను, సాయి కిషోర్ కూడా బీఆర్ఎస్‌లో చేరారు. కార్పొరేటర్ సామల హేమతో పాటు నాయకులు పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డిని ఎదుర్కొనే సత్తా ప్రతి పక్షాలకు లేదు

- మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహరెడ్డి
- మంత్రి మల్లారెడ్డి చేసిన మంచి పనులే భారీ మెజార్టీతో గెలిపిస్తాయి



నవతెలంగాణ-మేడ్చల్

మంత్రి మల్లారెడ్డిని ఎదుర్కొనే సత్తా మేడ్చల్ నియోజకవర్గంలోని ప్రతిపక్షాలకు లేదని మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో మంత్రి మల్లారెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వార్డులోని ఇంటింటికి వెళ్లి ఎన్నికల కర పత్రాలు అందించి మంత్రి మల్లారెడ్డికి ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటును మించిన ఆయుధం మరొకటి లేదని అటువంటి అమూల్యమైన ఓటును ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు.



అసెంబ్లీ ఎన్నికల లో మంత్రి మల్లారెడ్డి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ వారు సమస్యలు పరిష్కరించే ప్రజల మనిషి మంత్రి మల్లారెడ్డిని కొనియాడారు. కరోనా కష్ట కాలంలో నియోజక వర్గ ప్రజలకు ఉచిత ఐసోలేషన్ సదుపాయాన్ని కల్పించిన ఘనత, సొంత నిధులతో అభివృద్ధి పనులను చేపట్టిన ఘనత మంత్రి మల్లారెడ్డికే సొంతమని పేర్కొన్నారు. మేడ్చల్ నియోజ కవర్గంలో మల్లారెడ్డి చేసిన మంచి పనులు ఆయనకు భారీ మెజారిటీతో విజయాన్ని కట్టబెడుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకురాలు పద్మ,ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేత



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ షేక్ పేట్ డివిజన్‌లోని, సత్వ మాగ్నస్ అపార్ట్‌మెంట్స్ వాసులతో బుక్ రీడర్ అనే కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో చిన్నారులకు వివిధ పోటీలు నిర్వహించి, వారి ప్రతిభను పరీక్షించి వారిలో గెలిచిన వారికి సర్టిఫికెట్లును అందజేసారు. అనంతరం అపార్ట్‌మెన్‌లు వాసుల సమస్యలు తెలుసుకుని వారి సమ స్యలను తక్షణమే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. మాగంటి గోపీనాథ్ అపార్ట్‌మెంట్ వాసులతో ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొని ప్లాంటేషన్ చేసారు. ఈ కార్యక్రమంలో సత్వ మాగ్నస్ అపార్ట్‌మెంట్స్ ప్రెసిడెంట్ వినాయక రావు , ఫహీమ్ ఖాజా, నీలేష్ విఠలాని,షేక్ రమీజ్, ఫహీమ్,షేక్‌పేట డివిజన్ అధ్యక్షుడు దుర్గం ప్రదీప్‌కుమార్, సయ్యద్ సజ్జాద్ తాధికారులు పాల్గొన్నారు.


దానం నాగేందర్ వినూత్నంగా ప్రచారం



నవతెలంగాణ-బంజారాహిల్స్

సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్ మద్దతు ప్రచారం వినూత్నంగా నిర్వహించారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో సోమాజిగూడ డివిజన్ బి ఎస్ మక్త ప్రాంతంలో గడప గడపకి వెళ్ళే సమయంలో భారీ గజమాల అలాగే విద్యార్థులతో సినిమా స్టైల్ లో డీజే పాటలతో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్ యాదవ్,లైబ్రరీ చైర్మన్లు ప్రసన్న రామూర్తి,తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడు మృతి



నవతెలంగాణ-బంజారాహిల్స్

గుర్తు తెలియని వృద్దుడు సుమారు 60 సంవత్సరాల వయసుగల వ్యక్తి మృతి చెందిన సంఘటన ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. టోలిచౌకి సమీపంలో మూడు నాలుగు సంవత్సరాల నుండి యాచకునిగా బిక్షాటన చేస్తూ బతుకుతున్న వృద్ధుడు ఆదివారం 3:25 గంటలకు మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మాని ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఎస్సీ వర్గీకరణపై ప్రధాని మోడీ సమాధానం చెప్పాలి



- కేంద్ర ప్రభుత్వం బిల్లుపై నిర్ణయం తీసుకోకుండా ఆలస్యం చేస్తుంది
- ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు

నవతెలంగాణ-ముషీరాబాద్

ఎస్సీ వర్గీకరణపై ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని కేంద్ర ప్రభుత్వం బిల్లుపై నిర్ణయం తీసుకోకుండా ఆలస్యం చేస్తుందని ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఇందిర పార్క్ ధర్నా చౌక్ వద్ద మాదిగల యుద్ధభేరి సభ నిర్వహించారు. ఈ సభలో మంత్రి హరీష్ రావు, తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై బీఆర్ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని ఎస్సీ వర్గీకరణ కోసం రెండు సార్లు అసెంబ్లీలో తీర్మానం చేసి పంపామని కేంద్ర ప్రభుత్వం బిల్లుపై నిర్ణయం తీసుకోకుండా ఆలస్యం చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి వస్తున్న ప్రధాని మోడీ ఎస్సీ వర్గీకరణపై సమాధానం చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించారని సాధించిన తెలంగాణను బంగారు తెలంగాణగా చేశారన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణకు దళితుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారన్నారు. రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. ప్రతి జిల్లాలో ఎస్సీ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఐఏఎస్ అకాడమీని బలోపేతం చేశామన్నారు. దళితుల జీవితాల్లో వెలుగు నింపేందుకు వారిని ఆర్థికంగా అభివృద్ధిలో తీసుకు రావడానికి దళిత బంధు అనే పథకం తీసుకువచ్చారన్నారు. ఇది నిరంతరం కొనసాగే పథకామని ప్రతి ఒక్క దళితునికి దళిత బంధు వర్తింప చేస్తామన్నారు. మాదిగల ఆత్మగౌరవం పెరగాలని, రాబోయే రోజుల్లో హైదరాబాద్‌లో మాదిగల కోసం ఆత్మగౌరవ భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సదా లక్ష్మీ విగ్రహం హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తాదని, ఎస్సీల కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని, మాదిగలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవుల్లో గాని ఇతర అవకాశాలు మాదిగలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడం కోసం సీఎం దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్..





నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఎన్నికల నేపథ్యంలో క్యూ ఆర్ టి బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అదనపు డిసిపి, అబిడ్స్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ టి.నరసింహారాజు ఆధ్వర్యంలో జిపిఓ చౌరస్తా నుంచి మహేష్ నగర్, గన్ ఫౌండ్రి, షేర్ గేట్ ,అగర్వాల్ ఛాంబర్స్, కింగ్ కోఠి, ఫర్ ద గేట్ ,కింగ్ కోఠి ,అగర్వాల్ ఛాంబర్స్, తాజ్ మహల్ హెూటల్, మీదుగా జిపిఓ వరకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ఆనంద్, ఏసిపి చంద్రశేఖర్, ఇన్ స్పెక్టర్ టి.నంసింహారాజు,అబిడ్స్, బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో డిఐలు, ఎస్ఐలు, పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.25కి కిలో ఉల్లిపాయ

నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో విక్రయిస్తున్న నిర్వాహకులు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఉల్లిపాయల ధరలు భారీగా పెరిగిపోవడంతో ధరలను అదుపు చేసేందుకు నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ. 25లకు కిలో ఉల్లిపాయల విక్రయాలను కొనసాగిస్తున్నారు. మార్కెట్‌లో కిలో రూ.70లకు పైగా అమ్మకాలు జరుగుతుండగా ధరలను అదుపు చేసేందుకు గాను ఉల్లిపాయల విక్రయాలను ప్రారంభించిన విషయం విధితమే. ఇదిలా ఉండగా ఆదివారం నగరంలోని పలు ప్రాంతాలలో ఉల్లిపాయల విక్రయాలను చేపట్టారు. ధరలు అదుపులోకి వచ్చేంత వరకు విక్రయాలను కొనసాగిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే ముషీరాబాద్ అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని రాంనగర్ చౌరస్తా వద్ద ముఠా జై సింహ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులే తన అనుచరులతో కలిసి పెద్ద ఎత్తున యువ నాయకులు సాయి గౌడ్ బీఆర్ఎస్ పార్టీలో చేరికయ్యారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. యువతరం రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షించారు. నేటి యువతే రేపటి భవిష్యత్తు అని తెలిపారు.ముషీరాబాద్ నియోజకవర్గంలో యువ నాయకులు సాయి గౌడ్ పార్టీలో చేరికోవడంతో పార్టీ మరింత పటిష్టతమైందన్నారు. సంక్షేమ పథకాలే భారీ మెజారిటీతో గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

వైశ్యుల వ్యాపారాభివృద్ధికి చిరునామా వీబీజీ



నవ తెలంగాణ-అంబర్‌పేట:

వైశ్యుల వ్యాపారాభివృద్ధికి వాసవి బిజినెస్ గ్రూపు (వీబీజీ) సంస్థ చిరునామాగా మారిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. వీబీజీ సంస్థ ఆధ్వర్యంలో వైశ్యుల కోసం ప్రత్యేకించి ఆదివారం ఉచిత బిజినెస్ మీట్ నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా బండారు సుబ్బారావు, గుండా ప్రకాష్, ఆర్ఎస్ పీ బద్రినాథ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ రంగాల్లోని వైశ్యవ్యాపారులు 300లకు పైగా పాల్గొని వ్యాపారాభివృద్ధికి తీసుకోవాల్సిన పలు అంశాలపై చర్చించారు. వైశ్యుల వ్యాపారాభివృద్ధికి అన్నీ ఒకే చోట లభించాలనే ఉద్దేశంతో 5 ఏళ్ల క్రితం వాసవి మాత ఆశీస్సులతో వీబీజీ సంస్థను స్థాపించినట్లు వ్యవస్థాపకులు టిఎస్ పీ ప్రసాద్, మడిపడిగే రాజు తెలిపారు. ఎటువంటి ప్రవేశ రుసుం లేకుండానే వైశ్యవ్యాపారులకు ఎప్పటికప్పుడు తగు సూచనలు సలహాలు ఇస్తూ వారు వ్యాపార అభివృద్ధి చేసుకునేందుకు అవసరమైన విధంగా ఇలాంటి బిజినెస్ మీట్స్ ద్వారా తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మారుతి, సంతోష్, సతీష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ పరిధిలోని బీమా మైదాన్ గుడాల్ బస్తీ, ఎల్ఐసి కాలనీ, అంబేద్కర్ నగర్, డిబిఆర్‌మిల్, ఎలకల బస్తీ, రోటరీ కాలనీ తదితర బస్తీలో అంజన్‌కుమార్ యాదవ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నియోజకవర్గంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయించానన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే చేసిందేమీ లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పిస్తే పూర్తి స్థాయిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజలు బీఆర్ఎస్‌పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని కాంగ్రెస్ పార్టీకి వైపు మొగ్గు చూపుతున్నారని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ డివిజన్ అధ్యక్షులు భాస్కర్ నాయకులు శంకర్,వి డి కృష్ణ, శ్రీనివాస్ యాదవ్, నాగభూషణం, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గడ్డం సాయి జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ-అంబర్‌పేట:

ఘనంగా సత్య సాయి స్కూల్ అధినేత ప్రముఖ విద్యావేత్త గడ్డం సాయి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
సోమవారం | నవంబర్ 06, 2023 | www.navatelangana.com

ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర నష్టం



● తెలంగాణ మాలల జేఏసీ చైర్మెన్ చెరుకు రాంచందర్

నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రధాని నరేంద్ర మోడీ మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని మాదిగలకు ప్రధానమంత్రి సానుకూలంగా స్పందించడం మాలలకు అన్యాయమవుతుందని తెలంగాణ మాలల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ అన్నారు. లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ భవన్ ఆవరణలో ఆదివారం గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ సమావేశం జరిగింది. 150 డివిజన్లకు చెందిన మాల నాయకులు పాల్గొన్నారు. మాలల జేఏసి గ్రేటర్ హైదరాబాద్ చైర్మెన్ సుమన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ మాలల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ మాట్లాడుతూ మాలలు ఐక్యంగా ఉన్నప్పుడు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా బలంగా ఉంటారన్నారు. ఉషా మెహర కమిషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చేయడం వల్ల మాలలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. మాలలకు వారి జనాభా దామాషా ప్రకారం దళిత బంధు తదితర పథకాల్లో సమాన వాటా కల్పించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సలహాదారులు రావుల అంజయ్య, రాష్ట్ర వైస్ చైర్మన్లు గడ్డం సత్యనారాయణ, ఎం. సత్యనారాయణ, వర్కింగ్ చైర్మన్ వినోద్ కుమార్, చీఫ్ కో-ఆర్డినేటర్ బత్తుల రాంప్రసాద్, విజయ్ కుమార్, రాష్ట్ర సలహాదారులు బాలకృష్ణ, శ్రీధర్, రాజు, పాలడుగు శ్రీనివాస్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దళితులు ఐక్యంగా ఉంటూ రాజకీయ శక్తిగా ఎదగాలి



● దళిత ఐక్య వేదిక దసరా మిలాప్‌లో వక్తలు

నవ తెలంగాణ-ముషీరాబాద్

దేశ వ్యాప్తంగా దళితులు, వెనుకబడిన వర్గాల ప్రజలు రాజకీయ శక్తిగా ఎదగాలని పలువురు వక్తలు అన్నారు. రాజ్యాధికారం ద్వారానే దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం కాగలరన్నారు. దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దసరా మిలాప్ ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గజ్జల సూర్యనారాయణ, రూపుల వివేకానంద, గడ్డం నవీన్ సమన్వయం చేయగా కవాడిగూడ కార్పొరేటర్ రచన శ్రీ, బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు గడిచినా దళితుల పట్ల నేటికీ కుల వివక్షత కొనసాగుతోందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో ఈ సమాజం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కుల వివక్షత సైతం కొత్త కొత్త పోకడలను అవలంభిస్తూ దళిత అభివృద్ధికి ఆటంకంగా మారుతోందన్నారు. దళిత సమాజంలో ఎన్ని కులాలు ఉన్నా.. రాజకీయాలకు అతీతంగా వారంతా ఒకే తాటిపైకొచ్చి ఐక్యతను చాటుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రానున్న రోజుల్లో దళితుల ఐక్యత దిశగా దళిత ఐక్య వేదికి మరింత కృషి చేయాలని వారు సూచించారు. దసరా మిలాప్న పురస్కరించుకుని వివిధ పార్టీల, సంఘాల నాయకులను దళిత ఐక్య వేదిక ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో తిరుమల్ రావు, గడ్డం రమేష్, హరీష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సాహిత్యాన్ని కొత్త పుంతలు తొక్కిస్తాం..

● యువ రచయిత్రుల హామీ



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

విలువ కోల్పోని మన సాహిత్య వారసత్వాన్ని, కాలానుగుణంగా అందివస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమన్వయించి వినూత్న శైలిలో రచనలు చేస్తామని యువ రచయిత్రులు అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగిన యువ రచయిత్రుల సమ్మేళనంలో రెండవ రోజు పలు ఆసక్తికరమైన అంశాలపై చర్చలు జరిగాయి. కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీతలు మెర్సీ మార్గరెట్, మానస ఎండ్లూరి, ఆజాదీకా అమృత మహోత్సవ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన పోటీలో తెలంగాణ నుంచి హైదరాబాద్ చరిత్ర గ్రంథానికి బహుమతి పొందిన సుకన్య భువనగిరి, ఇటీవల కాలంలో తమ అద్భుత రచనలు ప్రచురించి సాహితీ విమర్శకుల ప్రశంసలు అందుకున్న యువ రచయిత్రులు, కవయిత్రులు, ఎస్.లహరి, రక్షిత సుమ, స్ఫూర్తి కందివనం, పల్లె దీక్షిత గౌడ్, రాగలీన, సోనీ కట్కూరి, పాలపర్తి హవీలా, శ్రీ నిధి విప్లవ శ్రీ ఇతర యువ రచయిత్రులతో తమ భవిష్యత్తు రచన ప్రణాళికలను పంచుకున్నారు. మెర్సీ మార్గరెట్, పెద్దింటి అశోక్ కుమార్ రచయిత్రులకు కథ, కవితా రచన మెలకువలను సుదీర్ఘంగా బోధించి అందరినీ ఒక కవిత లేదా కథ రాయమని కోరారు. ఈ మేరకు అందిన రచనల్ని పరిశీలించి తొలి రచనలే ప్రామాణికంగా ఉన్నాయని, మరింత సాధన చేసి ఉజ్వల భవిష్యత్తును ఆదుకోవాలని సూచించారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సమాపనోత్సవంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ సాహిత్య వికాసమే ప్రధాన ఆశయంగా కొనసాగుతున్న పరిషత్తు అన్ని భావాలకు వేదికగా నిలుస్తున్నదని తెలిపారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య మాట్లాడుతూ ఈ సమ్మేళనంలో ప్రతిభ కనబరిచిన కవయిత్రులు , రచయిత్రుల కోసం మలి విడత అధ్యయన శిబిరం నిర్వహించి తెలంగాణ సగర్వంగా చెప్పుకోగలిగిన సాహితీమూర్తులను తయారు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అధ్యాపకురాలు డాక్టర్ దాసోజు పద్మావతి, బాల సాహితీవేత్త గరిపెల్లి అశోక్ తదితరులు ప్రసంగించారు.

అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

● కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రోహిన్ రెడ్డి

నవ తెలంగాణ-అంబర్‌పేట:

అవకాశం ఇవ్వండి..అంబర్‌పేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని అంబర్‌పేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రోహిన్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్లకుంట డివిజన్ పరిధిలోని ఇంటింటి పాదయాత్ర నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే 6 గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు నియోజకవర్గాన్ని పట్టించుకున్న పాపానపోలేదని కేవలం ఆర్భాటాలకే ప్రాధాన్యత ఇచ్చాయని కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమానికి నిరంతర కృషి చేస్తుందని అన్ని వర్గాల తగిన ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆర్ లక్ష్మణ్ యాదవ్, లకుపతి యాదగిరి గౌడ్, శంభుల శ్రీకాంత్ గౌడ్, పోలినేని రామ్మోహన్ రావు, మోత రోహిత్ కుమార్, గోవర్ధన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

'మంత్రి సబితా గన్‌మెన్ సూసైడ్‌పై విచారణ జరిపించాలి'

● దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్ర మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎస్కార్ట్ గన్ మెన్ ఫజల్ సూసైడ్‌పై వెంటనే విచారణ జరిపించాలని దళిత బహుజన పార్టీ (డిబిపి) జాతీయ అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో రాష్ట్ర సీఎం కేసీఆర్, హోం శాఖ మంత్రిని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రికి సెక్యూరిటీ విధులు నిర్వహిస్తున్న అధికారే ఆత్మహత్య చేసుకున్నారంటే రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని ఆరోపించారు. పూర్తి స్థాయి విచారణ చేయకుండా ఆర్థిక ఇబ్బందులు కారణం చూపి నిర్ధారణకు రాకూడదని పోలీస్ శాఖకు సూచించారు. ఈ ఘటనపై ఐపీఎస్ రాష్ట్ర స్థాయి పోలీస్ అధికారి చేత విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజంగా బ్యాంకు అధికారుల వేధింపుల వల్లే సూసైడ్ చేసుకుంటే బాధ్యులైన బ్యాంకు అధికారులను వెంటనే అరెస్టు చేయాలని రాష్ట్ర డీజీపీని డిమాండ్ చేశారు.



ఫజల్ కుటుంబ సభ్యులకు రూ.10 కోట్ల ఎక్స్ గ్రేషియా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని కోరారు. ఫజల్ పెద్ద కూతురు ఫాతిమాకు గెజిటెడ్ స్థాయి పోలీస్ ఆఫీసర్ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఫజల్ ఆత్మహత్యపై వెంటనే విచారణ జరిపించి, నిందితులను వెంటనే హాజరు పరచాలని డిమాండ్ చేశారు.ఫజల్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు.ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

కాంగ్రెస్ వైపు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మురళీకృష్ణ?



నవ తెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కే.మురళీకృష్ణ రాజీనామా యోచనలో ఉన్నట్లు సమాచారం బీసీ నాయకుడిగా తెలంగాణ బీసీ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు ఉన్న మురళి కృష్ణ గత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ తదినంతరం బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారు. కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తన అనుచరులు చెప్పుకుంటున్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట:



సీనియర్ నాయకులు కే. సురేష్ యాదవ్, చంద్రకాంత్ యాదవ్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ మంత్రి సి కృష్ణ యాదవ్. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మూల రవీందర్ గౌడ్, కేసరి నర్సింగ్ యాదవ్, శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఇజ్రాయిల్ ఆటవిక యుద్ధాన్ని ఆపాలని కోరుతూ జకార్తాలోని నేషనల్ మాన్యుమెంట్ వద్ద భారీ ర్యాలీ

పాలస్తీనాకు సంఘీభావంగా
ప్రపంచ వ్యాపితంగా ర్యాలీలు

1 వాషింగ్టన్‌లో వైట్ హౌస్ ఎదుట భారీ ప్రదర్శన
1 జకార్తాలో పోటెత్తిన జన సంద్రం

వాషింగ్టన్/ జకార్తా: గాజాలో గత నెల రోజులుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధాన్ని ఆపాలని కోరుతూ శని, ఆది వారాల్లో భారీ ర్యాలీలు ప్రపంచవ్యాపితంగా జరిగాయి. అమెరికా రాజధాని వాషింగ్టన్ డిసిలో వైట్ హౌస్ ఎదుట శనివారం వేలాది మందితో పాలస్తీనా సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఇజ్రాయిల్ అనాగరిక దాడుల్లో గత 30 రోజుల్లో పది వేల మంది దాకా చనిపోయారు. వీరిలో మహిళలు, పిల్లలే అధికం. ఇజ్రాయిల్ ఊచకోత యథేచ్ఛగా సాగుతున్నా దీనిని ఆపేందుకు అమెరికా ససేమిరా అంటోందని నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలస్తీనాలో కనివిని ఎరుగని రీతిలో సాగుతున్న మారణహోమానికి బైడెనే కారణమని నిందించారు. 'బైడెన్ బైడెన్ యు కాంట్ హైడ్' (బైడెన్ బైడెన్ నువ్వు దాక్కోలేవు) అంటూ వారు బిగ్గరగా నినదించారు. గాజాలో ఇజ్రాయిల్ అదే పనిగా సాగిస్తున్న బాంబు దాడులు జాతి ప్రక్షాళనకు దారితీసే ప్రమాదముందని ఐరాస నిపుణులు హెచ్చరించారు. ఇండొనేషియా, పాకిస్తాన్, భారత్‌తో తదితర దేశాల్లోనూ పాలస్తీనాకు సంఘీభావంగా పీపుల్స్ మార్చ్‌లు జరిగాయి.జకార్తాలో జాతీయ స్మృతి చిహ్నం వద్ద బ్రహ్మాండమైన ర్యాలీ నిర్వహించారు.



పాలస్తీనాకు సంఘీభావంగా వాషింగ్టన్‌లో వైట్ హౌస్ ఎదుట వేలాది మంది అమెరికన్ల ర్యాలీ

కేసీఆరే మళ్లీ సీఎం

= బీఆర్ఎస్ ఎన్నారై విభాగం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్‌పార్టీ విజయం సాధిస్తుందనీ, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని భారత రాష్ట్ర సమితి ఎన్నారై యూఎస్ఏ విభాగం కో ఆర్డినేటర్ తన్నీరు మహేశ్ అన్నారు. యూఎస్ఏ లోని డెలవేర్ రాష్ట్రంలో చార్లెస్ ఈ ప్రైస్ మెమోరియల్ పార్క్‌లో 'గులాబీల జెండలే రామక్క' అనే పాటను టెస్ల లైట్ షో ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి తెలంగాణ మోడల్ అవసరమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్లోబల్ డిజిటల్ మీడియా కో ఆర్డినేటర్ మహేష్ బీగాల, బాస్కర్ పిన్నా తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టంలో ఆ భాగాన్ని కొట్టివేయలేం

= నోటీసు ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ
= జనగణన తర్వాతే అమల్లోకి...

న్యూఢిల్లీ : మహిళా రిజర్వేషన్ చట్టంలోని ఓ భాగాన్ని కొట్టివేయడం కష్టమని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. జనగణన తర్వాతే ఈ చట్టం అమలులోకి వస్తుందని తెలిపింది. సార్వత్రిక ఎన్నికల లోగా లోక్‌సభలో, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లు అమలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలంటూ కాంగ్రెస్ నేత జయ ఠాకూర్ దాఖలు చేసిన పిటిషన్‌పై నోటీసు జారీ చేసేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ పెండింగులో ఉన్నదని, ఠాకూర్ అభ్యర్థనను ఈ నెల 22న పరిశీలిస్తామని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, ఎస్‌వీఎన్ భట్టితో కూడిన బెంచ్ తెలిపింది. ఠాకూర్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ వాదనలు వినేందుకు సుప్రీం బెంచ్ నిరాకరించింది.

మధ్యప్రదేశ్‌లో 35 మంది బీజేపీ నేతలపై వేటు

= బుజ్జగింపు ప్రయత్నాలు విఫలం తరువాతే బహిష్కరణ

న్యూఢిల్లీ బ్యూరో : మధ్యప్రదేశ్‌లో 35 మంది బీజేపీ నేతలపై వేటు పడింది. బుజ్జగింపు ప్రయత్నాలు విఫలం తరువాతే బహిష్కరణ జరిగింది. తిరుగుబాటుదారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటూ, పార్టీ అధికారిక అభ్యర్థులకు వ్యతిరేకంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న 35 మంది నేతలను బీజేపీ సస్పెండ్ చేసింది. సస్పెండ్ చేయబడిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది చంబల్, బుందేల్‌ఖండ్, మాల్వా-నిమార్ ప్రాంతాలకు చెందినవారు ఉన్నారు. వేటు పడిన జాబితాలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. మొరెనా నుంచి మాజీ మంత్రి రుస్తోమ్ సింగ్, తికమ్‌గఢ్ నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే కేకే శ్రీవాస్తవ్, బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు నందకుమార్ చౌహాన్ కుమారుడు హర్షన్ వర్ధన్ చౌహాన్, సిద్ధి నుంచి బీజేపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కేదార్‌నాథ్ శుక్లా తదితరులను పార్టీ సస్పెండ్ చేసింది. తిరుగుబాటు నేతలను శాంతింపజేసేందుకు కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్ సహా పలువురు సీనియర్ నేతలు రంగంలోకి దిగారు. చాలా వరకు విఫలమయ్యారు. మధ్యప్రదేశ్‌లో మూడు రోజుల పర్యటనలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా తిరుగుబాటుదారులను శాంతింపజేసేందుకు ప్రయత్నించారు.

జాతీయ రహదారి బాధిత ఆదివాసీలకు నష్టపరిహారం ఇప్పించాలి

1 ఏపీ సీఎంకు సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి లేఖ

అమరావతి : జాతీయ రహదారి నెంబరు 516ఇ విస్తరణ కోసం ధ్వంసం చేసి, స్వాధీనం చేసుకున్న భూములకు సంబంధించి ఆదివాసీలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సీపీ(ఐ)ఎం ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆదివారం లేఖ రాశారు. విజయనగరం నుంచి రాజమండ్రి వరకు జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 156ఇ) నిర్మాణానికి ప్రభుత్వం అనుమతినిచ్చిందని, దీనికోసం అల్లూరి సీతారామరాజు జిల్లాలో అనంతగిరి, అరకు, డుంబ్రిగుడ, హుకుంపేట, పాడేరు, జి మాడుగుల, జికెవీధి, కొయ్యూరు, రాజవొమ్మంగి మొత్తం 11 మండలాల్లో రహదారి నిర్మాణ పనులను గుత్తేదారు ప్రారంభించి 30 శాతం పూర్తి చేశారని తెలిపారు. ముఖ్యంగా జిరాయితీ పట్టా భూమి, అటవీ పోడు భూములు కలిపి సుమారు 50 ఎకరాలు రహదారికి ఇరువైపులా ధ్వంసం చేశారని, ఆదివాసీలకు అటవీ పోడు భూములే ప్రధానమైన జీవనాధారమని పేర్కొన్నారు. కాఫీ తోటలు, వరి, రాజ్‌మా చిక్కుడు, పసుపు పంట సుమారు 1500 మంది సాగుచేస్తున్నారని తెలిపారు. 2005వ సంవత్సరానికన్నా ముందు అటవీ ప్రాంతంలో జీవిస్తున్న, సాగుచేస్తున్న ఆదివాసీలకు వ్యక్తిగత, ఉమ్మడి అటవీ యాజమాన్యపు హక్కును కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు. పదెకరాలకు తక్కువ లేకుండా వ్యక్తిగత అటవీహక్కు పత్రాలు జారీచేయాల్సిన అధికారులు హక్కు పత్రాలు లేవని మాయమాటలు చెప్పి బలవంతంగా లాక్కొన్నారని, తాగునీరు పైపు, గ్రామ ఆలయాన్ని కూడా ధ్వంసం చేశారని వివరించారు.

కలర్ కాస్మెటిక్స్ కి ఆర్గానిక్ హార్వెస్ట్

నవతెలంగాణ-హైదరాబాద్

భారతదేశంలోని ప్రముఖ సర్టిఫైడ్ ఆర్గానిక్ బ్యూటీ బ్రాండ్ ఆర్గానిక్ హార్వెస్ట్, కొత్త మేకప్ శ్రేణిని విడుదల చేసి కలర్ కాస్మెటిక్స్ విభాగంలోకి ప్రవేశించింది. ఆమోదం పొందిన సేంద్రీయ పదార్థాలను వినియోగించి, చక్కగా రూపొందించిన బ్యూటీ పరిష్కారాలను అందిస్తోంది. టాక్సిన్-రహిత, క్రూరత్వ - రహిత సూత్రీకరణలను అందించే తన వారసత్వాన్ని కొనసాగించడానికి కట్టుబడి, మేకప్ కోసం ఆర్గానిక్ హార్వెస్ట్ ఒక కొత్త నమూనాను అందజేస్తుంది. పర్యావరణానికి హితమైన, సురక్షితంగా సౌందర్యాన్ని పెంపొందించే ఈ మేకప్ ఉత్పత్తుల శ్రేణిని ఆర్గానిక్ హార్వెస్ట్ ఆవిష్కరించింది. నటి, బ్రాండ్ అంబాసిడర్ నిమ్రత్ కౌర్ కలిసి ఆకర్షణీయమైన డిజిటల్ వీడియో క్యాంపెయిన్తో పాటు, ఆర్గానిక్ హార్వెస్ట్ ప్రకృతిలోని అత్యుత్తమ పదార్థాలను అత్యాధునిక సౌందర్య సాంకేతికతతో సమన్వయం చేయడం ద్వారా సౌందర్య పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని గుడ్ బ్రాండ్స్ కో సీఈఓ సుబ్లీన్ అనేజా తెలిపారు.

బీజేపీపై యువనేతల ఆగ్రహం

= టికెట్ల కేటాయింపుపై తీవ్ర అసంతృప్తి
= అవకాశవాదులకు సీట్లివ్వడంపై ప్రశ్నిస్తున్న వైనం
= పార్టీ కోసం పనిచేస్తున్నా పట్టించుకోకపోవడంపై నిలదీత



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో బీజేపీ క్షేత్రస్థాయిలో ఎంతోకొంత పునాది వేసుకున్న దంటే దానికి యువతే కారణం. ఇప్పుడు ఆ యువతే బీజేపీ నాయకత్వంపై తిరగబడుతున్నది. టికెట్ల కేటాయింపులో తమకు జరుగుతున్న అన్యాయంపై తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నది. పార్టీ ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తున్న తమనే పట్టించుకోకపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నది. అవకాశవాదులకు సీట్లివ్వడంపై ప్రశ్నిస్తున్నది.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీలో యువ నాయకులకు కనీసం 10 శాతం టికెట్లు ఇవ్వాలనే డిమాండ్‌ను బీజేవైఎం తెరపైకి తెచ్చింది. కానీ, రాష్ట్ర నాయకత్వం దీన్నేం పట్టించుకోలేదు. బీజేపీ భావజాలంతో సంబంధం లేని వారికి టికెట్లు కేటాయిస్తూ పోతున్నది. విద్యార్థి విభాగం నుంచి క్షేత్రస్థాయిలో పనిచేస్తూ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని యువతలో ఎక్కిస్తూ బీజేపీని బలోపేతం చేస్తున్న తమకు పార్టీలో ప్రాధాన్యత ఎందుకివ్వడం లేదని రాష్ట్ర నాయకత్వాన్ని యువనాయకులు ప్రశ్నిస్తున్నారు. టికెట్ కోసం ఆశపడి వస్తున్నవారికి ప్రాధాన్యత ఇవ్వడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. సిద్ధాంత భావజాలం లేకుండా తమ అవసరం కోసం పార్టీలోకి వచ్చే వారు ఎన్నికలు అయిపోగానే తమ దారి తాము చూసుకుంటారనీ, అలాంటి వారికి సీట్లు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. ఓడినా, గెలిచినా పార్టీ కోసం కష్టపడి పనిచేసేది యువమోర్చా నాయకులే అని తేల్చిచెబుతున్నారు. ఇప్పటికే ఆ పార్టీ యువ నేత రాకేశ్‌రెడ్డి రాజీనామా చేసిన విషయం విదితమే. భావోద్వేగాలను రెచ్చగొట్టి యువతను ఆకర్షిస్తున్న బీజేపీ..రాజకీయంగా వాడకుంటున్నదని ఆయన స్వయంగా ఆరోపిస్తున్న విషయం విదితమే. ఒక్క తేజస్వీ సూర్యను ఎంపీగా చేసి దేశానికంతా ఆయన్నే చూపుతున్నదనీ, ఆయన తప్ప పార్టీల్లో యువకులెవ్వరూ లేరా? అని పార్టీని కడిగిపారేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర నాయకత్వం తీరుపై గోషామహల్ సీటు ఆశించిన విక్రమ్ గౌడ్ కూడా ఆగ్రహంతో ఉన్నారు.

ముషీరాబాద్ టికెట్ రాకపోవడంతో దత్తాత్రేయ బిడ్డ బండారు విజయలక్ష్మి కూడా అలిగి కూర్చున్నది. బీజేపీ యువ నేతలు గడీల శ్రీకాంత్‌గౌడ్, సింగాయపల్లి గోపి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు కూడా పార్టీ నేతల తీరుపై ఆగ్రహంతో ఉన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి టికెట్‌ను బీజేవైఎం నేతలు భానుప్రసాద్, సాయి ఆశిస్తున్నారు . ఇప్పటి వరకూ ఆ స్థానంలో అభ్యర్థినే ప్రకటించలేదు. పొత్తుల్లో భాగంగా చివరి జాబితాలో ఆ సీటును జనసేనకు కేటాయించబోతున్నారనే ప్రచారంతో వారిద్దరూ అలర్ట్ అయ్యారు. పార్టీ ఎదుగుదలలో యువనాయకత్వం కృషిని జాతీయస్థాయి నాయకులకు వివరించి సీటు తెచ్చుకునే పనిలో వారిద్దరూ ఎవరికివారు ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకవేళ టికెట్ దక్కకపోతే వారు పార్టీకి దూరమయ్యే అవకాశం కూడా ఉందనే చర్చ మొదలైంది.

అవినీతిని అంతం చేయాలి

= రైల్వే చీఫ్ విజిలెన్స్ అఫీసర్ అర్వింద్ మల్ఖేడే

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అవినీతిని అంతం చేసేందుకు ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని దక్షిణ మధ్య రైల్వే చీఫ్ విజిలెన్స్ అఫీసర్ అర్వింద్ మల్ఖేడే అన్నారు. అవినీతికి పాల్పడినా, ప్రలోభపెట్టినా నేరమేననీ, దేశ భవిష్యత్ నిర్దేశకులు ప్రభుత్వ ఉద్యోగులేననీ, వారు అవినీతికి దూరంగా ఉంటే, ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవల్ని అందించగలుగుతామని అభిప్రాయపడ్డారు. దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో ఆదివారంనాడిక్కడి కాచిగూడ రైల్వే స్టేషన్‌లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. ఈ సందర్భంగా ఉద్యోగులు నిర్వహించిన అవగాహనా ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. అవినీతికి కారణాలు, అవినీతి పద్ధతులు, వాటిని అరికట్టే విధానాలపై ఉద్యోగులకు విశదీకరించారు. అనంతరం 'నుక్కడ్' అనే నాటకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ ఏడీఆర్ఎం/ఆపరేషన్స్ ఎం.కోటేశ్వరరావు, ఏడీఆర్ఎం/ఇన్ఫ్రా ఎమ్ఏ రెహ్మాన్,





సీనియర్ డి.సి.యం. వై బాలాజీ కిరణ్, సీనియర్ డి.ఇ.ఇ. కే కిరణ్ కుమార్, సీనియర్ డి.యం.ఇ. జీషన్ అహ్మద్, డి.పి.వో/కో-ఆర్డినేషన్ ఎ.జె.వి.ప్రకాష్ కుమార్, డి.ఇ.యన్/ఎస్టేట్ శశాంక్ యాదగిరి, స్టేషన్ డైరెక్టర్/కాచిగూడ కే బాలాజీ, ఎ.డి.ఇన్.హెచ్.యమ్. బాబులు, ఎ.డి.ఇ.యన్./ఎస్టేట్ బి.రాము, స్టేషన్ మేనేజర్/కాచిగూడ ఆర్.బి.మీనా తదితరులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తత

= సమ్మెలో ఉన్న గార్మెంట్ ఫ్యాక్టరీలను తెరిచిన పోలీసులు
= కార్మికులపై రబ్బరు బుల్లెట్లు, టియర్ గ్యాస్ ప్రయోగం



ఢాకా : బంగ్లాదేశ్‌లో కార్మికుల సమ్మె కారణంగా మూత పడిన గార్మెంట్ ఫ్యాక్టరీలను పోలీసులు తెరవడంతో ఉద్రికత్త పరిస్థితులు నెలకున్నాయి. గార్మెంట్ ఫ్యాక్టరీలను తెరవకుండా పోలీసుల చర్యలను కార్మికులు తీవ్రంగా వ్యతిరేకించారు. విధుల్లోకి వెళ్లకుండా తోటి కార్మికులను కార్మికులు అడ్డుకోవడంతో పాటు ఆందోళనలకు దిగారు. దీంతో కార్మికులను చెదరగొట్టడానికి వారిపై పోలీసులు రబ్బరు బుల్లెట్లు, టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఢాకాకు 60 కిలీమీటర్ల దూరంలో ఉన్న శ్రీపూర్ వద్ద 35 ఏళ్ల మహిళ తీవ్రంగా గాయపడింది. కాగా, కొన్ని ప్రాంతాల్లో కార్మికులు ఫ్యాక్టరీలకు నిప్పు అంటించారని, లూటీలకు పాల్పడ్డారని పోలీసులు ఆరోపిస్తున్నారు.

వేతనాలను కనీసం మూడు రెట్లు పెంచాలని డిమాండ్‌తో కొన్ని రోజుల నుంచి బంగ్లాదేశ్‌లోని గార్మెంట్ కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారు. దీంతో వారం రోజుల నుంచి గార్మెంట్ ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో పోలీసులు వాటిని తెరిచారు. కార్మికులు దీనిని తీవ్రంగా ప్రతిఘటించారు. 'బ్రాండ్లు, రిటైలర్ల లాభం గురించి మాత్రమే ప్రభుత్వం శ్రద్ధ పెడుతుంది. కార్మికుల శ్రేయస్సు లేదా కార్మికులు అర్ధాకలితో ఉన్నారనే వాస్తవాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు' అని బంగ్లాదేశ్ గార్మెంట్ అండ్ ఇండస్ట్రియల్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ కల్పోనా అక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజుల నుంచి సాగుతున్న సమ్మెతో కొన్ని ప్రపంచ అగ్రశ్రేణి ఫ్యాషన్ బ్రాండ్‌ల ఉత్పత్తికి అంతరాయం కలిగిందని, దీంతో పోలీసులు రంగంలోకి దిగారని ఆరోపించారు.

జీవన వ్యయాలు విపరీతంగా పెరిగిపోవడంతో కుటుంబాన్ని పోషించ లేక ఇబ్బందులు పడుతున్నామని గార్మెంట్ కార్మికులు చెబుతున్నారు.

సమ్మెతో ఫ్యాక్టరీ యజమానులకు ప్రాతినిధ్యం వహిస్తున్న బంగ్లాదేశ్ గార్మెంట్ తయారీదారులు, ఎగుమతిదారుల సంఘం (బిజిఎంఇఎ) కార్మికులకు 25 శాతం వేతన పెంపును అందించింది. అయితే ఇది కార్మికులు డిమాండ్ చేస్తున్న కోరిన 23,000 టాకాల (209 అమెరికా డాలర్లు) నెలవారీ వేతనం కంటే ఇది చాలా తక్కువగా ఉంది.

బంగ్లాదేశ్‌లో సుమారు 3,500 గార్మెంట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. దక్షిణాసియా నుంచి ఎగుమతయ్యే మొత్తం ఎగుమతుల్లో 85 శాతం వాటాను ఈ ఫ్యాక్టరీలు కలిగి ఉన్నాయి. గ్యాప్, వాల్‌మార్ట్, హెచ్‌అండ్ ఎం, జారా, ఇండిటెక్స్, బెస్ట్ సెల్లర్, లెవీస్, మార్క్స్ అండ్ స్పెన్సర్, ప్రిమార్క్ అల్డి వంటి ప్రపంచ ప్రముఖ బ్రాండ్ల యూనిట్లు బంగ్లాదేశ్‌లో ఉన్నాయి. అయితే కార్మికుల పని పరిస్థితులు చాలా భయంకరంగా ఉన్నాయి. ఇక్కడ కనీస నెలసరి వేతనాలు 8,300 టాకా (75 డాలర్లు) నుండి ప్రారంభమవుతాయి.

శాసనసభ తాజా చట్టాన్ని రూపొందించగలదు

= కానీ.. కోర్టు తీర్పును నేరుగా అతిక్రమించ లేదు: భారత ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్

న్యూఢిల్లీ: ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచర్, న్యాయవ్యవస్థల మధ్య అధికారాల విభజనపై భారత ప్రధాన న్యాయ మూర్తి డి వై చంద్రచూడ్ కీలక వ్యాఖ్య లు చేశారు. చట్టంలోని లోపాన్ని సరి చేయడానికి శాసనసభ తాజా చట్టాన్ని రూపొందించగలిగినప్పటికీ.. అది కోర్టును నేరుగా అధిగమించదని ఆయన అన్నారు. "కోర్టు తీర్పు వచ్చిన ప్పుడు శాసనసభ ఏమి చేయ గలదో, శాసనసభ ఏమి చేయలేదో అనేదానికి మధ్య విభజన రేఖ ఉంది. ఒక నిర్దిష్ట సమస్యను నిర్ణయించే న్యాయస్థానం తీర్పు ఉంటే.. ఆ తీర్పు చట్టంలోని లోపాలను ఎత్తిచూపినట్లయితే, లోపాన్ని నయం చేయడానికి తాజా చట్టాన్ని రూపొందించడానికి శాసన సభకు అధికారం ఉంటుంది. న్యాయ స్థానం తీర్పును శాసనసభ నేరుగా తిరస్కరించడం సాధ్యం కాదు... అది పూర్తిగా అనుమతించ



బడదు... కానీ ఒక తీర్పు చట్టం యొక్క నిర్దిష్ట దృక్కోణాన్ని తీసుకుంటే, లోపాన్ని నయం చేయడానికి అది శాసనసభకు ఎల్లప్పుడూ తలుపు తెరిచి ఉంటుంది"అని హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ఆయన అన్నారు.

రాజస్థాన్‌లో సీపీఐ(ఎం) విస్తృత ప్రచారం





సికార్ : రాజస్థాన్‌లో సీపీఐ(ఎం) అభ్యర్థులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న సభలకు, ఎన్నికల ర్యాలీలకు భారీగా జనం హాజరవుతున్నారు. రాయిసింగ్‌నగర్ నుంచి అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్యోంపత్‌రామ్ నామినేషన్ సందర్భంగా శనివారం వేలాదిమంది జనం తరలివచ్చారు. అభ్యర్థికి మద్దతుగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సికార్ జిల్లా లక్ష్మానగర్ అభ్యర్థిగా బరిలో నిలిచిన విజేందర్ దాకా నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది.

బీజేపీ లో చేరే వార్తే
అవినీతిపరులు : కేజ్రీవాల్



చండీఘర్ : అవినీతికి వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వ పోరాటం ఓ 'జిమ్మిక్కు' అని ఆప్ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ విమర్శించారు. హర్యానాలోని రోహ్‌తక్‌లో ఆప్ ఆదివారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. అవినీతికి, నేరానికి పాల్పడిన వ్యక్తి బీజేపీ లో చేరగానే.. ఈడీ,సీబీఐ, ఐటి వంటి దర్యాప్తు సంస్థలు అతనిని తాకేందుకు కూడా సాహసించవని విమర్శించారు. 'అవినీతి పరులంటే ఇడి విచారణతో జైలు పాలైన వారు కాదు. ఈడీ భయంతో బీజేపీ లో చేరిన వారే అవినీతి పరులు. ఇడి దాడులతో జైలు పాలైన వారు, బీజేపీ లో చేరని వారు నిజాయితీపరులు. ఎప్పటికైనా వారు జైలు నుంచి బయటికి వస్తారు" అని అన్నారు. నిజాయితీ లేనివారు జైలుకెళ్తే.. జీవితాంతం జైలులోనే ఉండాల్సివస్తుందని వారికి తెలుసని, అందుకే బీజేపీ లో చేరతారని చెప్పారు. అవినీతిపరులు, నిజాయితీపరుల మధ్య తేడాను ప్రజలు స్పష్టంగా తెలుసుకోవాలని అన్నారు. ఇటీవల ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కేజ్రీవాల్‌కు ఇడి సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే.

నిజ్జర్ హత్య ఆరోపణలపై ఆధారాలు సమర్పించండి : భారత రాయబారి

ఒట్టావా : ఖలిస్తానీ వేర్పాటువాద నేత నిజ్జర్ హత్య ఆరోపణలపై కెనడా ప్రభుత్వం ఆధారాలు చూపాలని భారత రాయబారి సంజయ్ కుమార్ వర్మ పేర్కొన్నారు. అంతర్జాతీయ మీడియా గ్లోబ్ అండ్ మెయిల్‌తో ఆయన మాట్లాడుతూ నిజ్జర్ హత్యలో భారతదేశ ప్రమేయం ఉందని ఆరోపించిన కెనడా, దాని మిత్ర దేశాలు స్పష్టమైన ఆధారాలు చూపించలేదని విమర్శించారు. ఈ కేసు దర్యాప్తులో వారికి సహాయం చేయడానికి నిర్దిష్ట లేదా సంబంధిత సమాచారం అందించలేదని చెప్పారు. ఈ దర్యాప్తు మొత్తాన్ని తారుమారు చేశారని ఆరోపించారు. ఈ హత్యలో భారత ఏజెంట్లు ఉన్నట్లు చెప్పాలని కెనడాలోని అత్యున్నత స్థాయి అధికారుల నుంచి సూచనలు వచ్చాయని అన్నారు.

సుప్రీంలో ఇంప్లీడ్ అవుతాం-ఎమ్మెల్సీ కే కవిత

సుప్రీంకోర్టు విచారణలో ఉన్న మహిళా రిజర్వేషన్ల బిల్లు తక్షణ అమలు కేసులో న్యాయ నిపుణుల సలహా మేరకు ఇంప్లీడ్ అవుతామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ బిల్లు అమలుపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలనీ, 2024 సార్వత్రిక ఎన్నికల నుంచే ఈ రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

బీసీ కులగణన చేస్తేనే బీజేపీకి మద్దతు

= 7 న జరిగే బీసీ సదస్సులో ప్రధాని ప్రకటించాలి
= లేకుంటే 9న భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తాం : బీసీ వెల్ఫేర్ సోసియేషన్ జాతీయ అధ్యక్షులు జాజుల



నవతెలంగాణబ్యూరో- హైదరాబాద్

బీసీ ముఖ్యమంత్రితో పాటు బీసీల కుల గణన, దామాషా ప్రకారం రిజర్వేన్లు, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ప్రకటిస్తేనే బీజేపీకి మద్దతిస్తామని బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన బీసీల రాజకీయ మేధో మదన సదస్సులో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ 23, కాంగ్రెస్ 20 స్థానాల్లో మాత్రమే బీసీలకు టికెట్లు కేటాయించాయని విమర్శించారు. ఒకటి అర శాతం ఉన్న సామాజిక తరగతులకు మెజార్టీ సీట్లు ఇచ్చాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ కుల గణన చేపడుతామని చెబుతున్న రాహుల్ గాంధీ మాటలు నమ్మశక్యంగా లేవని అన్నారు. ఉదయపూర్ డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు దిక్కులేదని విమర్శించారు. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో బీజేపీ 7న హైదరాబాద్‌లో నిర్వహించే బీసీ సదస్సులో ప్రధాని స్పష్టమైన హామి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ నెల 9న భవిష్యత్ కార్యచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ చిరంజీవులు, రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.